RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 | సంచిక : 172 | గుంటూరు | బుధవారం, డిసెంబర్ 04, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12




## అమరావతికి భారీ విరాళం ఇచ్చిన మహిళ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు రాజధాని అమరావతి నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విరాళాలు అందించారు. ఇందులో విద్యార్థుల దగ్గర నుంచి వ్యాపారుల వరకూ ఉన్నారు. అయితే తాజాగా కృష్ణా జిల్లాకు చెందిన ఓ మహిళ అమరావతికి కోటి రూపాయలు విరాళంగా అందించారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లికి చెందిన కోగంటి ఇందిరాదేవి కుమార్తె విజయలక్ష్మి అమరావతి నిర్మాణం కోసం రూ. కోటి ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన విజయలక్ష్మి కోటి రూపాయల విరాళం తాలూకు చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. మరోవైపు విజయలక్ష్మి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. విజయలక్ష్మి తల్లి ఇందిరాదేవి గతంలో సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్‌గా వ్యవహరించారు. అయితే ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణంలో తన భాగస్వామ్యం కూడా ఉండాలని ఇందిరాదేవి ఆశించేవారు. దీంతో అమ్మ కోరిక నెరవేర్చేందుకు విజయలక్ష్మి హైదరాబాద్‌లోని స్థలాన్ని అమ్మి.. అమరావతికి విరాళం అందించారు. తల్లి ఇందిరాదేవి పేరిట కోటి రూపాయలను విరాళంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతికి అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మిని సీఎం చంద్రబాబు అభినందించారు. రాజధాని నిర్మాణం కోసం విజయలక్ష్మి ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందని చంద్రబాబు కొనియాడారు. మరోవైపు అమరావతి మీద ప్రత్యేక దృష్టి పెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. నిర్మాణ పనులను ప్రారంభించే దిశగా చర్యలు ప్రారంభించింది. రూ. 11,467 కోట్లతో రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సోమవారం ఆమోదం తెలిపింది. రూ. 2,498 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు.. రూ. 1,585 కోట్లతో కాలువల అభివృద్ధి, రిజర్వాయర్ల నిర్మాణం.. రూ. 3,525 కోట్లతో ఐఏఎస్, గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారుల నివాస భవనాలు నిర్మించనున్నారు. మరోవైపు అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన లేఅవుట్ల అభివృద్ధి కోసం రూ. 3,859 కోట్లు కేటాయించారు. ఈ పనులకు త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. టెండర్ల ఖరారు ప్రక్రియ పూర్తైన తర్వాత శరవేగంగా పనులు చేపట్టాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

## వాయిదా నోటీసులు తిరస్కరించిన రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్

- ♦ రాజ్యసభలో మంగళవారం మామూలుగా కార్యకలాపాలు
- ♦ జీరో అవర్‌లో ఎస్‌పి వాకౌట్



న్యూఢిల్లీ డిసెంబర్ 3 : రోజుల పాటు సభా కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయిన తరువాత రాజ్యసభ మంగళవారం మామూలుగా పని చేసింది. ప్రజా ప్రాధాన్యం ఉన్న అంశాలను సభ్యులు ప్రస్తావించారు. సభ నిర్ణీత జీరో అవర్‌ను ముందు చేపట్టింది. ఆ తరువాత ప్రశ్నోత్తరాల సమయం సాగింది. అదానీ గ్రూప్‌పై అవినీతి ఆరోపణలు, యుపి సంభాల్‌లో హింసాకాండ సహా పలు సమస్యలపై ప్రతిపక్ష సభ్యులు రభస సృష్టిస్తుండడంతో నవంబర్ 25న శీతాకాల సెషన్ ప్రారంభమైనప్పటి నుంచి రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాన్నీ నిర్వహించలేకపోయింది. కాగా, మంగళవారం జీరో అవర్ (ఉదయం సెషన్)లో సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) సభలో నుంచి వాకౌట్ చేసింది. టిఎంసి సభ్యులు కూడా కొద్ది సేపు వాకౌట్ చేశారు. 267 నిబంధన కింద తనకు 42 వాయిదా నోటీసులు అందాయని, రాజ్యాంగాన్ని ఆమోదించిన శతాబ్ది చివరి త్రైమాసికంలో ఇంత వరకు ఇవే అధికమని చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ అంతకుముందు చెప్పారు. తాను నోటీసుల్లో దేనినీ అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఎంపి ఒకరు 267 నిబంధన కింద ఒకటికి మించి నోటీసులు ఇచ్చారని, ఆ సభ్యునికి వాటి ప్రస్తావనకు అవకాశం ఇవ్వడం ఏమాత్రం సాధ్యం కాదని ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. 267 కింద నోటీస్‌ను పరిశీలించే ముందే బహిరంగపరచడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అది 'నిబంధనలను బేఖాతరు చేయడమే' అని, అది మరీ తీవ్రమైన విషయమని చైర్మన్ అభివర్ణించారు.

వివిధ పార్టీల నేతల దృష్టికి దీనిని తీసుకువెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. అత్యున్నత నైతిక ప్రమాణాలు పాటించవలసిందిగా సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత సభ జీరో అవర్ ప్రస్తావనలతో సాగింది. చైర్మన్ ముందస్తు అనుమతితో ఆ సమయంలో అంశాలను సభ్యులు ప్రస్తావించారు. తమిళనాడులో ఫెంగల్ తుపాను సృష్టించిన సమస్యలను ఎం మొహమద్ అబ్దుల్లా (డిఎంకె), వైకో (ఎండిఎంకె) సభ దృష్టికి తీసుకువచ్చారు. ఒడిశా పూరిలో ప్రతిపాదిత అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తి చేసి, పని చేయించాలని సుభాశీశ్ ఖుంతియా (బిజెడి) కోరారు. రామ గోపాల్ యాదవ్ (ఎస్‌పి) సంభాల్‌లో ఇటీవలి హింసాకాండ అంశాన్ని లేవదీశారు. కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారి కూడా ఆ అంశంపై మాట్లాడారు



## సమీకృత పర్యాటక 2024-29 కి కేబినెట్ ఆమోదం

- స్పోర్ట్స్ పాలసీలో మార్పులు
- డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం
- సీఆర్‌డీఏ ఆమోదించిన 23 అంశాలకు గ్రీన్‌సిగ్నల్

అమరావతి డిసెంబర్ 3 : ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలకు ఆమోదం పలికింది. ముఖ్యంగా సమీకృత పర్యాటక 2024-29 కి ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ ( CRDA ) ఆమోదించిన 23 అంశాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు, ఏపీ టెక్స్‌టైల్, ఏపీ మారిటం, డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని జరుపడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకానికి, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు ఓకే చెప్పింది. గత ఐదేళ్లలో నిర్మించని గృహాల రద్దుపై సమావేశం చర్చించింది.

## మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడికి మరో షాక్

- ప్లాంట్ మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విశాఖ జోన్ ఆదేశాలు

వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆయన కుటుంబానికి చెందిన మరో రొయ్యల ఫ్యాక్టరీ మూసివేతకు ఆదేశాలు జారీ అయ్యాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (కాలుష్య నియంత్రణ మండలి) విశాఖపట్నం జోనల్ కార్యాలయం ఉత్తర్వులిచ్చింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ సమీపంలో వీరభద్ర ఎక్స్‌పోర్ట్స్ పేరుతో ఫ్యాక్టరీ ఉంది.. ఇక్కడ నిబంధనలు ఉల్లంఘించి కార్యకలాపాలు సాగించారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత నిర్వహించిన తనిఖీల్లో ఈ పరిశ్రమలో అతిక్రమణలు గుర్తించి సరిదిద్దుకోవాలని పీసీబీ నోటీసులు జారీ చేసింది. అయినా సరే పట్టించుకోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేయమని (క్లోజింగ్ ఆర్డర్) ఉత్తర్వులిచ్చారు అధికారులు. క్లోజింగ్ ఆర్డర్ ఇచ్చిన వీరభద్ర ఎక్స్‌పోర్ట్స్ రొయ్యల శు




ద్ధి యూనిట్ 25 టన్నుల సామర్థ్యంతో నడుస్తోంది. ఇక్కడ 300 మంది పనిచేస్తుండగా.. 1.5 టన్నుల అమ్మోనియా నిల్వ ట్యాంకు ఉంటే.. లీకేజీలు, ప్రమాదాలు గుర్తించే హెచ్చరికల వ్యవస్థ ఏర్పాటు చేయలేదని చెబుతున్నారు. అలాగే వ్యర్థాల శుద్ధికేంద్రం ఉన్నా సరిగా పనిచేయడంలేదని.. అనుమతి లేకుండా 20 టన్నుల ఐస్ ట్యూబ్ ప్లాంటు నిర్వహిస్తున్నట్లు గుర్తించారట. ఈ లోపాలన్నీ సరిదిద్దుకోవాలని జులై 3న నోటీసులు జారీ చేశారు.. ఆ తర్వాత తనిఖీలు చేసినా స్పందించకపోవడంతో మూసివేతకు ఉత్తర్వులు జారీ చేశారు. వీరభద్ర ఎక్స్‌పోర్ట్స్ ఫ్యాక్టరీలో రొయ్యల్ని శుద్ధిలో భాగంగా వచ్చే వ్యర్థాలను డిస్పోజ్ కంపెనీకి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ చాలా తక్కువకు అప్పగిచడంతో పాటుగా మిగిలినదాన్ని అనధికారికంగా బయటకు పంపేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఆగస్టు 8న ఈ లోపాలపై వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫ్యాక్టరీ యాజమాన్యం.. ఆర్‌టీపీఎంఎస్ (రియల్‌టైం పొల్యూషన్ మానిటరింగ్ సిస్టమ్) ను అందుబాటులోకి తెచ్చి.. త్వరలో పీసీబీ సర్వర్‌కు కనెక్ట్ చేస్తామన్నారు. తమకు నవంబరు వరకు గడువివ్వాలని కోరగా.. సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు మూడు నెలల సమయం అడిగారు. కానీ నవంబర్ నెల ముగిసినా ఈ లోపాలను సరిదిద్దలేదు.. ఈనెల 21న పీసీబీ కమిటీ ఫ్యాక్టరీకి వచ్చి ఈ విషయాన్ని నిర్ధారించింది. గతంలో చెప్పిన గడువులోగా లోపాలను సరిదిద్దకపోవడంతో ప్లాంట్‌ను సీజ్ చేస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ఆగస్టు 6న కాకినాడ జిల్లా కరప మండలం గురజనాపల్లిలో ద్వారంపూడి కుటుంబానికే చెందిన రొయ్యలశుద్ధి పరిశ్రమలోనూ ఉల్లంఘనలు గుర్తించి మూసివేయించిన సంగతి తెలిసిందే. తాజాగా రెండో ఫ్యాక్టరీకి సంబంధించి క్లోజింగ్ ఆర్డర్ ఇచ్చారు. వరుసగా రెండు ఫ్యాక్టరీలు మూసివేయడం ద్వారంపూడికి ఎదురు దెబ్బ అనే చెప్పాలి.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక

- ■ దర్శనాలకు సంబంధించి కీలక నిర్ణయం
- ■ వీఐపీ బ్రేక్ దర్శనాలపై ఈవో ప్రకటన

శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం వెళ్లే భక్తులకు ముఖ్యగమనిక. దర్శనాలకు సంబంధించి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలంలో రద్దీ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో.. ప్రభుత్వ సెలవు రోజుల్లో అలంకార దర్శనం మాత్రమే ఉంటుందన్నారు. శని, ఆది, సోమ వారాల్లో, రద్దీ రోజుల్లో ఉదయాస్తమాన, ప్రాతకాల, గర్భాలయ, ప్రదోషకాల, సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రద్దీ రోజుల్లో సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్పర్శదర్శనం, అభిషేకాలు రద్దు వివరాలను వార్షిక క్యాలెండర్‌గా విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అలాగే వైదిక కమిటీ సూచించిన విశేష రోజుల్లో రూ. 500 రుసుంతో మల్లన్న సర్పదర్శనం.. రూ. 5 వేల రుసుంతో నిర్వహిస్తున్న గర్భాలయ ఆర్జిత అభిషేకాలు.. రూ. 1500 రుసుంతో నిర్వహిస్తున్నసామూహికార్జిత అభిషేకాలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. భక్తులందరూ ఈ మార్పును గమనించాలన్నారు. శ్రీశైల దేవస్థానంలో లోక కల్యాణం కోసం కార్తీకమాసం పొడవునా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమితో ముగిశాయి. కార్తీక శుద్ధ పాడ్యమి (గత నెల 2) నుంచి ఈ భజన కార్యక్రమం ప్రారంభమైంది.. కార్తీక మాసం మొత్తం నిరంతరంగా రేయింబవళ్లు అఖండ శివ పంచాక్షరి నామ భజన జరిగింది. కర్నూలు జిల్లాకు చెందిన రెండు భజన బృందాలు, కర్ణాటకలోని నాలుగు భజన బృందాలకు ఈ భజనల్లో అవకాశం దక్కింది. కర్నూలు శ్రీ గురు నిమిషాంబ దేవి భజనమండలికి నవంబర్ 2 నుంచి 7 వరకు.. కర్నూలు చెన్నకేశవ నాటక కళా భజన మండలికి గత నెల 7 నుంచి 12 వరకూ భజనలకు అవకాశం కల్పించారు ఆలయ అధికారులు. కర్ణాటకలోని బళ్లారి శ్రీశైల మల్లికార్జున భజన సంఘం నవంబర్ 12నుంచి 17 వరకు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రాయచూర్ జిల్లా గోపన దేవరహల్లి శ్రీ మౌళి బసవేశ్వర భజన్ సంఘ్ వారు గత నెల 17 నుంచి 22 వరకు.. రాయచూర్ జిల్లా సుమ్మేశ్వరాహాల్ శ్రీ మల్లికార్జున భజన మండలి ఆధ్వర్యంలో గత నెల 22 నుంచి 27 వరకు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత నెల 27 నుంచి ఈ నెల 2 వరకు రాయచూర్ జిల్లా గోపన దేవరహల్లి శ్రీ ప్రభులింగ్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో భజనలు చేశారు. ముగింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## వెనుకకు తగ్గిన ఏక్‌నాథ్ షిండే

మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అకస్మాత్తుగా తన వైఖరి మార్చుకున్నారని, రోజుల తరబడి ముమ్మరంగా సంప్రదింపులు సాగించిన అనంతరం రానున్న మహాయుతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతల నిర్వహణకు ఆయన అంగీకరించినట్లు అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి. ఆ వర్గాల సమాచారం ప్రకారం, బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా తిరిగి అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. గురువారం (5న) ముంబయిలో అత్యున్నత స్థాయి ప్రమాణ స్వీకారోత్సవంలో ఫడ్నవీస్, ఎన్‌సిపి నేత అజిత్ పవార్‌తో కలసి షిండే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇది షిండే వైఖరిలో గణనీయమైన మార్పును సూచిస్తోంది. రెండు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా మహారాష్ట్రకు సారథ్యం వహించిన శివసేన అధిపతి ఫడ్నవీస్ కింద ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు అంగీకరించేందుకు తొలుత విముఖంగా ఉన్నారని సమాచారం. మహాయుతి భాగస్వామ్య పక్షాలు బిజెపి, శివసేన, ఎన్‌సిపి మధ్య మంత్రి పదవులు, మంత్రిత్వశాఖల కేటాయింపు ఆ ముగ్గురి ప్రమాణ స్వీకారం అనంతరం జరగవచ్చు. ఈ పరిణామం దృష్ట్యా మహాయుతి కూటమిలో అంతా సవ్యంగా ఉందని, ప్రమాణ స్వీకారోత్సవం ముందు నిర్ణయించిన ప్రకారమే సాగుతుందని శివసేన నేత సంజయ్ శిర్సాట్ తెలిపారు. 'ఆ ముగ్గురు నేతలు కూర్చుని, మాట్లాడుకున్నారు. గందరగోళం ఏమీ లేదు' అని శిర్సాట్ చెప్పారు. మహాయుతి భాగస్వామ్య పక్షాల్లో బిజెపి హోమ్, రెవెన్యూ వంటి కీలక శాఖలతో సహా 2122 మంత్రిత్వశాఖలు పొందవచ్చు. పార్టీ స్పీకర్, శాసన మండలి చైర్మన్ పదవులను అట్టిపెట్టుకోవచ్చు. ఇక శివసేన 16 మంత్రిత్వశాఖలు అడిగింది. కానీ పట్టణ అభివృద్ధి శాఖ సహా 12 మంత్రిత్వశాఖలతో పార్టీ సరిపెట్టుకోవచ్చు. పార్టీ శాసన మండలి చైర్మన్ పదవి కోసం కూడా పోటీ పడుతోంది. పార్టీకి ఇప్పటికే డిప్యూటీ చైర్మన్ పదవి ఉంది. కాగా, ఎన్‌సిపి ఆర్థిక, డిప్యూటీ స్పీకర్ సహా 910 మంత్రిత్వశాఖలు పొందవచ్చు. గొంతు ఇన్ఫెక్షన్‌బీ జ్వరం వల్ల థాణెలోని ఒక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న షిండే రానున్న రోజుల్లో క్యాబినెట్



పదవుల ఖరారుపై చర్చలకు సారథ్యం వహిస్తారని ఆ వర్గాలు తెలియజేశాయి. కాగా, ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన తరువాత ఆరోగ్యం గురించిన ప్రశ్నకు 'నేను బాగానే ఉన్నాను' అని షిండే సమాధానం ఇచ్చారు. ప్రమాణ స్వీకారోత్సవం సన్నాహకాల కోసం మహారాష్ట్ర అధికారులతో షిండే సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఇది ఇలా ఉండగా, బిజెపి శాసనసభా పక్షం తమ నేతను ఎన్నుకునేందుకు బుధవారం ఉదయం 10 గంటలకు సమావేశం కానున్నది. ఆ సమావేశం తరువాత తమ ముఖ్యమంత్రి అభ్యర్థిపై బిజెపి లాంఛనంగా ప్రకటన చేయవచ్చు.

# సంపాదకీయం

## నష్టాల మినహాయింపుపై మోడీ ప్రభుత్వ టోకరా

అదాని విద్యుత్‌ను రాజస్థాన్ నుండి సెకి ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాన్ని, ధరను సమర్థించుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డిస్కాంలు, ఎపిఈఆర్‌సి చేసిన వాదనలలో రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు జరిగే సరఫరాకు పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలను (ఐఎస్‌టిఎస్) చెల్లించనవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందనేది ఒకటి. అదేవిధంగా, ఆ క్రమంలో వాటిల్లే ప్రసార నష్టాల నుండి కూడా మినహాయింపు ఇచ్చిందనేది మరో వాదన. అంటే, ప్రసార నష్టాలను తగ్గించకుండా రాష్ట్రానికి పూర్తిగా అదాని విద్యుత్ సరఫరా జరుగుతుందని దీని అర్థం. అందువల్ల అదాని విద్యుత్ కొనుగోలు లాభదాయకమని వాదించారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులతో పేర్కొన్న గడువులో నెలకొల్పే సౌర, పవన, మరికొన్ని ప్రాజెక్టులకు ఇలాంటి మినహాయింపులను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 25 ఏళ్ళ పాటు ఈ మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే, ఆ ఉత్తర్వులలో ఈ ప్రసార చార్జీలు, నష్టాలకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది స్పష్టం చేయలేదు. మోడి ప్రభుత్వం అలాంటి వ్యయాన్ని పిజిసిఐఎల్‌కు సర్దుబాటు చేయటం లేదు. పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన చార్జీలను కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) నిర్ణయిస్తుంది. ఆ యా రాష్ట్రాలలోని డిస్కాంలు ఇతర రాష్ట్రాలలోని విద్యుత్ ప్రాజెక్టుల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌ను ప్రసారం చేసేందుకు అవసరమైన ప్రసార సామర్థ్యానికి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకుంటాయి. ఆ సామర్థ్యం మేరకే అవి సిఇఆర్‌సి నిర్ణయించిన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లిస్తాయి. అయితే, సిఇఆర్‌సి ఈ విధానాన్ని మార్చి, ఒక ప్రసార ప్రాజెక్టును నెలకొల్పిన ప్రాంతంలోని రాష్ట్రాల డిస్కాములు అవి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకున్న ప్రసార సామర్థ్యానికే గాకుండా, ఆ ప్రాంతంలోని ప్రసార ప్రాజెక్టు సామర్థ్యానికి అవసరమైన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లించాలని రెగ్యులేషన్ తెచ్చింది. గత సంవత్సరాలలో సంబంధిత డిస్కాం ఎక్స్ఛేంజిల ద్వారా, మార్కెట్‌లో కొనుగోలు చేసిన విద్యుత్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని ఐఎస్‌టిఎస్ చార్జీలను నిర్ణయించే జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ జారీ చేసి, దాని ప్రకారం చార్జీలను నిర్ణయిస్తున్నది. అయితే, మోడి ప్రభుత్వం పైన పేర్కొన్న ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాల మినహాయింపులను ఎలా సర్దుబాటు చేయాలనే అంశాన్ని రెగ్యులేషన్‌లో, తన చార్జీల ఉత్తర్వులలో సిఇఆర్‌సి దాటవేసింది. వాటికయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ఎక్కడా పేర్కొనలేదు. సిఇఆర్‌సి అడ్డగోలు విధానాన్ని సవాలు చేస్తూ పలు రాష్ట్రాల డిస్కాంలు దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయపరమైన వివాదాలు నడుస్తున్నాయి. మోడి ప్రభుత్వం, సిఇఆర్‌సి ఇలాంటి మోసపూరిత వైఖరులతో వ్యవహరించటం వల్ల, ప్రకటించిన ఐఎస్‌టిఎస్ చార్జీల, ప్రసార నష్టాల మినహాయింపుల ప్రయోజనాలు వినియోగదారులకు దక్కకుండా పోతున్నాయి. ఆ మినహాయింపులకయ్యే వ్యయం కూడా సిఇఆర్‌సి కనీసపాటి నిజాయితీ లేకుండా అనుసరిస్తున్న అడ్డగోలు విధానంతో విద్యుత్ వినియోగదారులపై పడుతున్నది. అంటే, మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు మిధ్యగా మారాయి. ఇలాంటి మినహాయింపులను ఇస్తున్నట్లు ప్రకటించిన మోడి ప్రభుత్వం అవి అమలు జరగకుండా చేసి వినియోగదారులకు ప్రయోజనం కల్పించినట్లు ప్రచారం చేసుకుంటూ టోకరా వేస్తున్నది. అదాని ప్రాజెక్టుల, అలాంటి ఇతర ప్రాజెక్టుల సౌర విద్యుత్ చార్జీలు ఇలాంటి మినహాయింపులతో చవకగా ఉంటాయని మభ్యపెట్టడానికి మోడి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నది. అదాని సౌర విద్యుత్ ప్రసారానికి ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాలకు యూనిట్‌కు కనీసం రూ.2.20 అవుతుందని కన్సల్టెంట్లు, ఇంజనీర్ల అంచనా. దాని ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత జులై తొమ్మిదిన రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై విడుదల చేసిన శ్వేత పత్రంలో సెకి ద్వారా కొనే సౌర విద్యుత్‌కు జిఎన్ఎ (ఐఎస్‌టిఎస్) చార్జీల నిమిత్తం ఏడాదికి రూ.3000–3500 కోట్ల మేరకు అదనపు భారం పడుతుందని అంచనా చూపారు. అంటే, 25 ఏళ్ళలో ఈ అదనపు భారం రూ.75,000–87,500 కోట్ల మేరకు ఉంటుంది. ఇదిగాక, అదాని సౌర విద్యుత్ కొనుగోలు వల్ల, అధిక రేటు, సెకి కమిషన్, థర్మల్ విద్యుత్ బ్యాకింగ్ డౌన్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, మార్కెట్లో విద్యుత్ కొనుగోలుకు అయ్యే అదనపు వ్యయం, రాష్ట్ర సరిహద్దు నుండి రాష్ట్రమంతటా ఆ విద్యుత్ సరఫరాకు అదనంగా అయ్యే ప్రసార, పంపిణీ నష్టాలు, తదితరాలను కలుపుకుంటే, 25 ఏళ్ళలో అదనపు భారం ఇంకా చాలా అధికంగా ఉంటుంది. మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు అమలు కావు గనకే చంద్రబాబు నాయుడు ఈ అదనపు భారాల అంచనాలను శ్వేత పత్రంలో చూపారు. అదాని సౌర విద్యుత్ కొనుగోలుకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని యూనిట్‌కు రూ.5కు పైగా భారం వినియోగదారులపై పడుతుంది. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ విధానంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిదారులకు అనేక రాయితీలను,

మినహాయింపులను, ప్రోత్సాహకాలను ప్రకటించారు. అయితే, వాటికయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేశారు. అప్పటి ఎపిఈఆర్‌సి కూడా వాటికి సంబంధించి జారీ చేసిన రెగ్యులేషన్‌లలో ఆ వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేసింది. ఆచరణలో ఆ భారాలన్నిటిని వినియోగదారులపై మోపుతూ వస్తున్నారు. ఆవిధంగా మోడి, చంద్రబాబు ఒక తానులోని ముక్కలే. శ్వేత పత్రంలోను, దానిని విడుదల చేస్తూ మీడియాతో మాట్లాడినపుడు చంద్రబాబు అదాని పేరును, మోడి ప్రభుత్వ టోకరాను ప్రస్తావించకపోవటం గమనార్హం.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత దేశములో నౌకాదళ దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 4 వ తేదీన జరుపుతారు. 1971 డిసెంబరు 4న భారత నేవీ, పాకిస్తాన్ అతిపెద్ద నౌకాశ్రయం అయిన కరాచి పోర్టుపై మెరుపు దాడి చేసి మూడు ఓడలను ముంచి వేసింది. రాత్రి సమయంలో భారత్ చేసిన ఈ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్థం, భారత దేశంలో నౌకాదళ దినోత్సవం ను జరుపుకుంటారు. నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను గుర్తుచేసు కోవటానికి జరుపు కుంటారు. భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ద్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్



సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి.

భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమాన నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు.

ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి.

1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.

1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు.

జలాంత ర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఏస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఏస్ కల్వరి.




రామ కిష్టయ్య సంగన భట్ల...

కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన రోజైన 08 డిసెంబర్ న జలాంతర్గామి దినంగా భారత నావికాదళం జరుపు కుంటుంది.

# గాలిలో దీపంగా మైనార్టీల భద్రత

మతపరమైన హింసకు బంగ్లాదేశ్ ఆలవాలంగా మారుతోంది. షేక్ హసీనా గత ఆగస్టులో ప్రధాని పదవిని వదిలి, ఇండియాలో తలదాచుకున్నప్పటినుంచీ బంగ్లాదేశ్ లోని మతఛాందసవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం పరిపాటిగా మారింది. ఒక అంచనా ప్రకారం గత ఐదు నెలల్లో హిందువులపై 200కి పైగా దాడులు జరిగాయి. తొమ్మిదిమంది చనిపోగా, వందల సంఖ్యలో హిందువులు గాయపడ్డారు. భారీయెత్తున హిందువుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయి. బంగ్లాదేశ్ లో శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? నోబెల్ శాంతి బహుమతి విజేత మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా, ఈ దాడులు పెరిగాయే తప్ప తగ్గిన దాఖలాలు కనిపించడం లేదు. తాజాగా ఇస్కాన్ మాజీ అధికార ప్రతినిధి, బంగ్లాదేశ్ సనాతన్ జాగరణ్ మంచ్ నేత అయిన చందన్ కుమార్ దాస్ అలియాస్ చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్టుతో ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లాయి. పదిహేడు కోట్ల బంగ్లా జనాభాలో హిందువుల సంఖ్య కోటిన్నరకు మించదు. ఇతర మైనారిటీ వర్గాల సంఖ్య మరింత అల్పం. హిందువులలో అధికశాతం ఓటర్లు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీకి మద్దతు ఇస్తారనే దుగ్ధతో, అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు హసీనా ప్రభుత్వంపై పెల్లుబుకిన ప్రజాగ్రహం, ఇప్పుడు హిందువులపైకి మళ్ళింది. వారిపై మతఛాందసవాదులు దాడులకు పాల్పడుతూ, ఆస్తులను విధ్వంసం చేస్తూ వికృతానందం పొందుతున్నారు. చిట్టగాంగ్ లో ఇటీవల జరిగిన ఓ భారీ బహిరంగ సభలో జాతీయ పతాకానికంటే ఎత్తులో కాషాయ జెండాను ఆవిష్కరించి, తమ దేశ పతాకాన్ని అగౌరవపరిచారంటూ వచ్చిన ఓ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని అక్కడి పోలీసులు కృష్ణదాస్ ను అరెస్టు చేసి, జైలుకు పంపారు. అంతటితో ఆగకుండా కృష్ణదాస్ తోపాటు మరో 18మంది బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. చిట్టగాంగ్ లోని పుండరీక ధామ్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న కృష్ణదాస్ హిందువుల రక్షణకోసం పోరాటం సాగించడంలో ముందు వరసలో ఉంటున్నారు. హిందువుల పరిరక్షణకోసం ఆయన ఎనిమిది డిమాండ్లు చేసి, వాటి సాధనకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. హిందువులపై జరుగుతున్న దాడులపై విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం, బాధితులకు పరిహారం చెల్లించడం, ధ్వంసమైన ఆస్తులకు పరిహారం చెల్లించడం వంటివి ఆయన డిమాండ్లలో ప్రధానమైనవి. ఇటీవల జరిగిన అల్లర్ల నేపథ్యంలో యూనుస్ మైనారిటీ వర్గాల ప్రతినిధులతో చర్చలు జరిపినా, జాగరణ మంచ్ డిమాండ్లపై మాత్రం పెదవి విప్పలేదు. మైనారిటీలపై దాడులు జరిగితే తాను పదవినుంచి వైదొలగుతానని మొదట్లో ప్రకటించిన యూనుస్ ఇప్పుడు స్వరం మార్చారు. తమ దేశంలో జరుగుతున్నవి మతపరమైన దాడులు కావంటూ దౌర్జన్యకారులకు వత్తాసు పలకడంతో విస్తుపోవడం ప్రజాస్వామికవాదుల వంతయింది. మరోవైపు కృష్ణదాస్ చేస్తున్న పోరాటం మత ఛాందసవాదులకు కంటగింపుగా మారింది. ఆయన అరెస్టుతో శాంతించని దౌర్జన్యకారులు హిందూ దేవాలయాలపై మూకుమ్మడి దాడులు జరిపి విధ్వంసం సృష్టిస్తున్నారు. కృష్ణదాస్ అరెస్టు అనంతరం, తమ దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలను నిషేధించాలంటూ దాఖలైన ఓ పిటిషన్ ను ఢాకా హైకోర్టు కొట్టివేయడం బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్య వ్యవస్థ కొన ఊపిరితోనైనా బతికి ఉందనడానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బంగ్లాదేశ్ కు చెందిన ఓ జాతీయ పత్రిక నిర్వహించిన తాజా సర్వేలో దేశంలోని 49 జిల్లాల్లో హిందువులపై దాడులు జరిగినట్లు వెల్లడి కావడం అక్కడ ప్రజాస్వామ్య పతనావస్థను కళ్లకు కడుతోంది. అంతేకాదు, ఆ దేశంలో మతపరమైన హింస క్రమేపీ పెరుగుతోందని రెండేళ్ల క్రితమే ఆమ్నెస్టీ ఇంటర్నెషనల్ ఆందోళన వ్యక్తం చేసింది. అయినా కనువిప్పు కలగని యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తాజాగా జరుగుతున్న దాడులపట్ల కూడా ఉదాసీన వైఖరి కనబరచడమే ఆశ్చర్యకరం. ఈ నేపథ్యంలో బంగ్లాను కట్టడి చేసేందుకు భారత్ రంగంలోకి దిగవలసిన ఆవశ్యకత కనబడుతోంది. మైనారిటీల భద్రతకు చర్యలు తీసుకోవాలంటూ భారత్ పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను బంగ్లాదేశ్ పెడచెవిన పెట్టడమే కాదు, పరిస్థితిని భారత్ తప్పుదోవ పట్టిస్తోందంటూ నిరసించడం యూనుస్ ప్రభుత్వం తెంపరితనానికి నిదర్శనం. విజ్ఞప్తులు, విన్నపాలతో యూనుస్ ప్రభుత్వం దారికి వస్తుందన్న ఆశలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో భారత్ ఆంక్షల కొరడా విధించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

## బడ్జెట్ కూర్పులో సాటిలేని మేటి కొణిజేటి



ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వివిధ కీలక శాఖల మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కర్ణాటక, తమిళ నాడు గవర్నర్ గా విధులు నిర్వర్తించిన అరుదైన అవకాశాలు పొందిన రాజకీయ దురంధరుడు. బడ్జెట్ తయారీ స్పెషలిస్టుగా, తన వాగ్ధాటితో శాసన సభ్యులను, మండలి సభ్యులను ఆకట్టుకున్న ప్రత్యేక శైలిని కలిగి ఉన్న ఘనుడు. విపక్షాలకు శాసన సభలో, మండలిలో ధీటైన సమాధానాలు చెప్పి ఒప్పించిన చతురుడు. 15సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన అరుదైన గౌరవం పొందిన మంత్రి. ఆయనే కొణిజేటి రోశయ్య. ఆచార్య ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన రోశయ్య అనేక పదవులు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ..ఎమ్మెల్సీగా..ఎంపీగా చట్ట సభల్లో సుదీర్ఘ కాలం పని చేసిన ఘనత ఆయనకే దక్కింది. 1968–85: శాసనమండలి సభ్యుడుగాబీ 1978–79: శాసన మండలిలో ప్రతిపక్ష నేతగాబీ 1979–83: రాష్ట్ర మంత్రిగాబీ 1985–89: తెనాలి శాసన సభ్యునిగాబీ 1989–94: మంత్రిగాబీ 2004–09: చీరాల శాసన సభ్యునిగాబీ 2004 : మంత్రిగాబీ 2009 : రాష్ట్ర శాసన మండలి సభ్యునిగాబీ 2009, సెప్టెంబరు – 2010 నవంబరు 24: ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగాబీ 3 సెప్టెంబరు 2009 25 జూన్ 2011 వరకు, కర్ణాటక గవర్నర్ గా 28 జూన్ 2014 31 ఆగస్టు 2014 వరకు, తమిళ నాడు గవర్నర్ గా 31 ఆగస్టు 2011 30 ఆగస్టు 2016 వరకు పని చేశారు. వివిధ పదవులు అనుభవించిన, సమర్ధ వంతంగా నిర్వహించిన సుధీర్ఘ రాజకీయ అనుభవ శాలి రోశయ్య. 1933, జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామములో జన్మించారు. గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. రోశయ్య విద్యార్థి దశలోనే ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసారు. ఆయన 1968,1974, 1980,2009 లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 1979లో టంగుటూరి అంజయ్య ప్రభుత్వంలో రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల శాఖలు, 1982లో కోట్ల విజయ భాస్కరరెడ్డి ప్రభుత్వంలో హెూం శాఖ, 1989లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, రవాణ, విద్యుత్తు శాఖలు, 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలు, 1992లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలకు మంత్రిగా పనిచేసారు. 1994 నుంచి 1996 వరకు ఆయన పీసీసీ అధ్యక్షుడిగా పని చేసారు. 1998లో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2004, 2009లో వై.యస్. రాజశేఖర రెడ్డి ప్రభుత్వములో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ (ఆర్థిక ప్రణాళిక)ను ఇప్పటికి 15 సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009–10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశ పెట్టారు. ఇందులో చివరి 7 సార్లు వరుసగా ప్రవేశ పెట్టడం విశేషం. అలా బడ్జెట్ కూర్పులో రోశయ్య సాటిలేని మేటి గా పేరు పొందారు.

ముఖ్యమంత్రిగా వై.ఎస్. రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడంతో 2009, సెప్టెంబర్ 3 న రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. పద్నాలుగు నెలలు అధికారంలో కొనసాగిన అనంతరం 2010 నవంబరు 24 వ తేదీన తన పదవికి రాజీనామా చేసారు . 2011 ఆగస్టు 31న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2016 ఆగస్టు 30 వరకూ గవర్నరుగా తన సేవలు అందించారు. 2007లో ఆంధ్ర విశ్వవిద్యాలయం రోశయ్యకు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. 2018 ఫిబ్రవరి 11 నాడు టి.సుబ్బి రామిరెడ్డి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యను గజమాలతో సత్కరించి జీవన సాఫల్య పురస్కారం అందించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా వెంకయ్య నాయుడు... రోశయ్యకు స్వర్ణ కంకణం బహుకరించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రోశయ్య (88) గత సంవత్సరం డిసెంబర్ 4న ఉదయం రక్త పోటు తగ్గి, ఆస్పత్రికి తరలించ బడి, మార్గమధ్యలోనే మృతి చెందారు. రోశయ్య తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు.

# ఇన్నొవేషన్ శక్తిగా భారతీయ నౌకాదళం

భారతీయ త్రివిధ దళాలైన ఆర్మీ, ఏయిర్ ఫోర్స్, నావికా దళం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనవిగా రుజువు చేసుకున్నాయి. 1612లో నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ తన అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన చిన్న నావికా దళం, స్వాతంత్ర్యానంతరం తనను తాను దేశ అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటూ, ఇన్నొవేషన్ ఆసరాతో స్వదేశీ పరిజ్ఞాన గొడుగు కింది అతి బలశాలిగా అవతరించడం మనందరికీ గర్వకారణం. అంకితభావం, సమరోత్సాహం, శౌర్య పరాక్రమాలు, క్రమశిక్షణ లాంటి కవచాలను ధరించి దేశానికి విజయాలను తేవడంతో పాటు సముద్ర తీరాల గస్తీ, దేశ భద్రత, అంతర్జాతీయ సంబంధాల్లో ఊతం ఇవ్వడం, దేశ ఆర్థికాభివృద్ధిలో తోత్పడడం, ప్రపంచ శాంతి స్థాపనకు పీస్ కీపింగ్ ఫోర్స్‌గా పని చేయడం, విపత్తు నిర్వహణ, సముద్రయానంలో ఇన్నొవేషన్, గస్తీలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో పాటు వినియోగం లాంటి పలు మహత్తర సేవలను అనునిత్యం అందిస్తున్నది. 1971 ఇండో–పాక్ యుద్ధంలో "ఆపరేషన్ ట్రిడెంట్":

1971 ఇండో–పాక్ యుద్ధ సమయంలో 03 డిసెంబర్ రోజున పాకిస్థానీ సేనలు భారత ఏయిర్ బేస్‌లపై ఆకస్మికంగా ముప్పేట దాడి చేయడం, దానికి ప్రతిస్పందనగా 4, 5 డిసెంబర్ 1971 రోజుల్లో భారత నావికా దళాలు "ఆపరేషన్ ట్రిడెంట్" పేరున కరాచీ టలోని పాకిస్థానీ నావికా దళ కేంద్రంపై దాడి చేయడంతో వేల కొది పాకిస్థానీ సైనికులు మరణించడం, భారత్‌కు తిరుగులేని విజయాన్ని ఇవ్వడం మన గత ఘన చరిత్ర. ఇండియన్ నావీ నేతృత్వంలో "ఆపరేషన్ ట్రిడెంట్" అర్చించి పెట్టిన ఘన విజయానికి గుర్తుగా ప్రతి ఏట 04 డిసెంబర్‌న "భారతీయ నావికా దళ దినోత్సం" ఘనంగా నిర్వహించుట ఆనవాయితీగా మారింది. దేశ భద్రత, విపత్తు సమయాల్లో అమూల్య సేవలు, సముద్ర తీర ప్రాంతాల పకడ్బందీ గస్తీ లాంటి పలు అమూల్య సేవలు అందించడంతో పాటు యుద్ధ సమయాల్లో లేదా దేశ రక్షణ విధులు నిర్వహిస్తున్న మన నావికా దళ అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం, వారి సేవలను స్మరించుకోవవడం, నావికా దళ వీరులకు కృతజ్ఞతలు తెలియజేయడం దేశ భక్తి పరులుగా మనందరి కనీస భాద్యత.

భారత నావికా దళ దినోత్సవం–2024 థీమ్: 04 డిసెంబర్ 2024న నిర్వహించుకుంటున్న భారతీయ నావికా దళ దినోత్సవ థీమ్‌గా "ఇన్నొవేషన్, స్వదేశీకరణతో భారత నావికా దళం భవిష్యత్తులో మహా శక్తివంతం ఎదగడం" అనే అంశాన్ని తీసుకొని ఆ దిశగా పటిష్ట అడుగులు వేస్తున్నది. స్వదేశీ టెక్నాలజీ వినియోగంతో బలపడడం, వినూత్న శాస్త్ర సాంకేతిక ప్రగతి వినియోగంతో నావీ సేవలు బలీయం కావడం కొనసాగుతూనే ఉన్నది. 04 డిసెంబర్ వేడుకలు న్యూఢిల్లీ గేట్‌వే ఆఫ్ ఇండియా కూడలిలో సాంస్కృతి కార్యక్రమాలు, అమర వీరులకు శ్రద్ధాంజలి గటించడం, విశిష్ట సేవలకు తగు గుర్తింపులు/పతకాలు ఇవ్వడం ఘనంగా జరుగుతుంది. భారతీయ నావికా దళం:



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

1612లో ఒక చిన్న దళంగా ప్రారంభమైన భారత నావికా దళం నేడు 67,252 మంది చురుకైన దళం, 75,000 రిజర్వ్ దళాలతో అభేద్యంగా, మహాశక్తివంతమైన సముద్రయాన/తీర గస్తీ దళంగా ఆవిర్భవించింది. "శామ్ నొ వరునా (పవిత్ర జలదేవత దీవెనలతో)" అనే నినాదంతో దేశ భద్రతే పరమ లక్ష్యంగా 150 నావలు/జలాంతర్గాములు, 300 ఏయిర్‌క్రాఫ్టుల బలంతో అభేద్యంగా మారడం హర్షదాయకం. భరతమాత సేవలో పుణీతం అవుతున్న భారత త్రివిధ దళాలు, నేడు ముఖ్యంగా నావికా దళ శౌర్య పరాక్రమ సాహస వీరులకు, అమరవీరుల కుటుంబాలకు వినయంగా కృతజ్ఞతలు తెలియజేద్దాం. నేల, జలం, ఆకాశమే హద్దుగా మన త్రివిధ దళాలకు సలాం చేద్దాం.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



దమ్మపేట డిసెంబర్03(వుదయం ప్రతినిధి): ప్రపంచ వికలాంగుల దినోత్సవంలి సందర్భంగా.... దమ్మ పేట మండల విద్యా వనరుల కేంద్రంలోనిమండల విద్యాశాఖ అధికారి కీసర.లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావలసిన సదుపాయాలు వాళ్లకి అందించే విద్య, వైద్యం మరియు పలు రకాల సేవలను గుర్తు చేసుకుంటూ అందరితో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా అన్ని రంగాలలో ముందు ఉండాలని మాట్లాడటం జరిగింది అదేవిధంగా. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటలు, పోటీలు మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి పిల్లలకి బహుమతులు ప్రధానం చేశారు, తవనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి,బి.రవీంద్రనాద్ రెడ్డి, ఐకెపి ఏపీఎం నాగేశ్వరరావు మందలపల్లి హెడ్మాస్టర్ వై.విన్నాయ్య , ఫిజియోథెరపిస్ట్. మాగంటి ప్రభాకర్ రావు,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ బి .నాగలక్ష్మి, ఎస్.కనకదుర్గ,కోట. స్పెసల్ ఎడ్యుకేషనల్ టీచర్ రవికుమార్, కె.పద్మా పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వి 6 గ్యారంటీల గారడి, ఆరు అబద్ధాలు, 66 మోసాలు - బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి / ఆలేరు : డిసెంబర్ వుదయం ప్రతినిధి : కాంగ్రెస్ వి 6 గ్యారంటీల గారడి, ఆరు అబద్ధాలు, 66 మోసాలు అని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆలేరులో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ..

. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీలు 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వకుండా రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద 2500, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, ఇవ్వకుండా సంవత్సర కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్వెల్ఫేర్ మంత్రి గా ఉండి 48 మంది విద్యార్థులు అస్వస్తతకు గురై కొందరు ఆత్మ హత్యలు చేసుకుంటే



కాపాడలేని దుస్తితి లో ఈ ప్రభుత్వం ఉంది అని, పట్టణం లో 30 పడకల ఆస్పత్రి ని వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తామన్నారు, అలేరును రెవెన్యూ డివిజన్ గా చేస్తామన్నారు. రైల్వే అన్డర్ ర్వాస్ హామిని వంద రోజుల్లో చేస్తామన్నారని శ్రీనివాస్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు ఉపాధ్యక్షులు పత్తి రాజు అయిలి సందీప్ జిల్లా నాయకులు బడుగు జహంగీర్,సముద్రాల శ్రీనివాస్, మల్రెడ్డి నరసింహారెడ్డి, పసునూరి వీరేశం పట్టణ కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్,

ద్వారపు రమణ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎగ్గిడి సంపత్ బీజేవైఎం నాయకులు కంతుల శంకర్, మైదం భాస్కర్,పాశికంటి సంపత్,సాయిబాబా సోషల్ మీడియా కన్వినర్ కటకం వెంకటేష్ సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ పత్తి రాములు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల భాద్యతగా మెలగాలి - తహసీల్దార్ శాంతి లాల్



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల భాద్యతగా మెలగాలని, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని మండల తహసీల్దార్ శాంతి లాల్ అన్నారు. మంగళవారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మండల తహసీల్దార్ శాంతి లాల్ హాజరై మాట్లాడుతూ... వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల భాద్యతగా మెలగాలని, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని కోరారు. యం.పి.డి.ఒ ఇందిర మాట్లాడుతూ... దివ్యాంగులను వారు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహిస్తూ, వారికి మేము ఉన్నామనే భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి మంజుల, ఫిజికల్ డైరెక్టరు నాతి మల్లేశం, సీఆర్పిలు సత్తిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

# అర్బన్ డే 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు.

## ఉచిత కంటి శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.





వర్దన్నపేట డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి ): పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా ప్రజలకిచ్చిన వాగ్ధనాలను అమలు చేసి ప్రజాపాలన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా వర్దన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ (బ్లాక్ ఆఫీస్ )వరకు 2కే రన్ ప్రోగ్రామ్ నిర్వహించారు

. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి ముఖ్యం పౌష్టిక ఆహారంతో పాటు వాకింగ్ కూడా ముఖ్యమేనని తెలపడానికి పట్టణ కేంద్రంలో 2కే రన్ నిర్వహించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను సంవత్సర కాలంలోనే అమలుపరిచి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని నిరూపించుకుందన్నారు. ప్రజలపై లక్షల కోట్ల భారాన్ని మోపి పుట్టబోయే పిల్లవానికి సైతం అప్పు చేసిన ఘనత బి ఆర్ యస్ పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. అభివృద్ధిని చూసి ఒర్వలేని ప్రతిపక్షాలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, చూడాలని కోరారు. ఒక ప్రతిపక్ష నేత దోచుకునే వాడు పోతే దాచుకునే వాడు వచ్చాడని విమర్శ చేయడం ఎంతవరకు సమంజనమన్నారు. 10 సంవత్సరాలు నియోజకవర్గాన్ని పాలించిన ఆనాటి ప్రభుత్వ ఎమ్మెల్యే, చేసిన అభివృద్ధి ఎంతో ఈ గడిచిన సంవత్సర కాలంలో నేను చేసిన అభివృద్ధి ఎంతో ప్రజల కళ్ళ ముందే కనబడుతుందని అన్నారు. అనవసర ఆరోపణలు చేస్తున్న నాయకులకి రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తదనంతరం గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ,బహుమతులని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ,కమిషనర్ సుధీర్ కుమార్,ఎమ్మార్వోవిజయసాగర్,సిఐ,ఎస్ఐ,కౌన్సిలర్ లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మండల నాయకులు పోషాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు తుళ్ళ రవి, ప్రిన్సిపాల్, మైనార్టీ విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారేకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి




దమ్మపేట డిసెంబర్03(వుదయం ప్రతినిధి): అశ్వరావుపేట శాసనసభ్యులుగా ఎన్నికై సంవత్సరకాలం పూర్తిగా కావడంతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఆర్థిక శు భాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు సేవా రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాజకీయ రంగ ప్రవేశం అనంతరం బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుకూలంగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల బాగోగులు చూసుకుంటూ 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే చేయనటువంటి సాహసపేతమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది

ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ కల్యాణ లక్ష్మి చెక్కులను వచ్చే పథకాలను అందిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఒక పెద్ద కొడుకుల ప్రజా సేవలో ముందుకు పోతున్నటువంటి వ్యక్తి మన ప్రియతమ నాయకుడు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అని ఆయన అన్నారు , 11 సంవత్సరాలుగా చూస్తూ వచ్చాను ఆయనకు రవ్వంత కూడా గర్వం లేకుండా నిస్వార్థంగా ఉండే అతి సామాన్యమైన వ్యక్తి ఎవరన్నా ఉన్నారు అంటే అది మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ . ప్రతిరోజు క్యాంప్ కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడుతూ నిత్యం ప్రజలతో ఉదయం,

సాయంత్రం, అర్ధ రాత్రి అని తేడా లేకుండా ప్రజల కోసం వారి సంక్షేమ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని ఆయన అన్నారు .

# దివ్యాంగులకు ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత..



రాయపర్తి డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు దివ్యాంగులు మానవతా దృక్పధ తో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు చెందినటువంటి దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్ లను పంపిణీ చేశారు. మా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా దివ్యాంగులకు మనోధైర్యం నింపుతూ దివ్యాంగులకు చేదోడు వాదోడుగా నిలబడాలని ఉద్దేశంతో వాళ్లకి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ అందజేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులుసాయికిరణ్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్03(వుదయం ప్రతినిధి): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# మోప్మా నూతన భవన ప్రారంభం...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) నూతన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా భవనాన్ని మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట సంజయ్ ప్రారంభించారు మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన మోప్మా భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాలని గత బీఆర్ఏస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అందించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు తాను ఎమ్మెల్యేగా గెలిచి నేటితో సంవత్సరం పూర్తి అవుతున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులనే ప్రారంభిస్తున్నానని అన్నారు

ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా అభివృద్ధి సహకరించట్లేదని బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీల సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నానని తెలిపారు రానున్న అసెంబ్లీ సమావేశాలలో కోరుట్ల నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనులకు నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని అసెంబ్లీలో గట్టిగా పోరాడుతానని తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిజాంసాగర్ లో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలోని రేషన్ దుకాణాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, నాయకులు మల్లప్ప పటేల్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం.

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క రికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీ ఆవరణలో వివిధ సంఘాలకు మూడు కోట్ల 85 లక్షల 90 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలో విద్యా వైద్యం వ్యవసాయ రంగాలపై దృష్టి సారించడంతోపాటు ప్రజల కనీస అవసరాలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. మునిసిపాలిటీలో ప్రతి కాలనీలో రహదారి లను ఏర్పాటు చేయడం జరిగింది అని త్వర లో జిల్లా కేంద్రంలో 550 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ దుస్తులను పంపిణీ చేశారు అదేవిధంగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అక్రమ రేషన్ బియ్యం రవాణాలో డీలర్లే కీలక పాత్ర

## ప్రతి నెల జోరుగా సాగుతున్న దందా అధికారుల పర్యవేక్షణ శూన్యం

## పిడిఎస్ అక్రమ రేషన్ బియ్యం రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేయలేరా?




భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి)కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని నేరుగా రేషన్ డీలర్లే అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు అని ప్రజలు బహిరంగానే చర్చించుకుంటున్నారు. ఇంతకముందు కొంతమంది అక్రమ దారులు ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి వారికి ఎంతో కొంత డబ్బు ఇచ్చి వారి దగ్గర ఉన్న పిడిఎస్ బియ్యాన్ని సేకరించి వారి ఆధీనంలో ఉన్న ఒక ప్రదేశం లో భద్రపరిచి పెద్ద మొత్తంగా సరుకులు తయారుచేసి అక్రమ రవాణా చేస్తూ లక్షల్లో దోచుకునేవారు. కానీ ఇప్పుడు డీలర్లే ప్రధాన సూత్రధారులుగా అక్రమ రేషన్ బియ్యం తరలింపులకు పాల్పడుతున్నారు. అనే విషయం ప్రజల్లో బాగా వినబడుతుంది. రేషన్ వినియోగదారుల దగ్గర నుంచి రేషన్ డీలర్లు వేలిముద్రలు తీసుకొని ఎంతో కొంత డబ్బు వినియోగదారులకు ఇస్తూ వాళ్లకు చెందవలసిన పిడిఎస్ బియ్యాన్ని ఆటోల ద్వారా రవాణా చేస్తూ ఒక ప్రదేశంలో భద్రపరిచి వినియోగదారులు అందరూ అయిపోయాక ఆ సరుకు మొత్తాన్ని రాత్రి సమయాల్లో అక్రమ రవాణా చేస్తూ పిడిఎస్ బియ్యాన్ని రేషన్ డీలర్లు నగదుగా చేసుకుంటున్నారు. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల్లో రామవరం, రుద్రంపూర్ , రాంపూర్, పెనగడప, సుజాతనగర్ ,లక్ష్మీదేవి పల్లి ఇంకా అనేక చోట్లలో అక్రమ రేషన్ బియ్యం తరలింపులు జోరుగా సాగుతున్నాయనె వార్తా ప్రజల్లో వినిపిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందించే పిడిఎఫ్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ పెద్ద మొత్తంలో నగదు రూపంలోకి మార్చుకుంటున్నారు. అంతేకాకుండా కొన్ని మిల్లు ఓనర్లతో చేతులు కలిపి పిడిఎస్ బియ్యానికి పాలిష్ వేసి వివిధ కంపెనీ పేర్లతో ప్రజలను మోసగిస్తూ అధిక రేట్లకు అమ్మకాలు జరుపుతున్నారు అనే వార్త కూడా బాగానే వినిపిస్తుంది. అధికారులు రేషన్ డీలర్ల పై నిఘాను పెట్టకపోవడం వల్లనే వారు అక్రమ రేషన్ బియ్యాన్ని ఏదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తూ పిడిఎస్ బియ్యాన్ని నగదుగా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రతి నెల ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందించే సమయాల్లో అధికారుల పర్యవేక్షణ ప్రతి రేషన్ డీలర్ల పైన నిఘ పెట్టాలని అలా అక్రమ రేషన్ బియ్యం తరలింపులకు పాల్పడే డీలర్లను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునితో పాటు పలువురిని పరామర్శ.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య ప్రమాదవశాత్తుతో టు వీలర్ వాహనం అదుపుతప్పి కింద పడగా కాలుకు దెబ్బ తగలడంతో విషయం తెలుసుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన గంగాపురం యాకాంతంగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే మైనార్టీ సెల్ యూత్ నాయకుడు మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ప్రమాదవశాత్తుతో జారికిందపడగా చేయి విరగగా హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన యువకుని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఆజహర్, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్, భాషబోయిన ఐలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాష, యూత్ నాయకులు వడ్డే రాజశేఖర్, గంగాపురం రాజు, వడ్డే వెంకటేష్, గంగాపురం అనిల్, నాయకులు రెడ్డి నాగార్జున్ రెడ్డి, భూక్య వెంకన్న, ఉప్పు రాజు, సుదగాని మురళి, బొప్పిడి పూర్ణచందర్ రావు, రంగాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడవిలో అగ్ని ప్రమాదాల వలన పర్యావరణానికి ముప్పు

## ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి.ప్రవీణ్ నాయక్



కాసిపేట డిసెంబర్ 3 (వుదయం విలేకరి) ముత్యంపల్లి, ధర్మారావుపేట్ సెక్షన్ల పరిది లో మంగళవారం అటవీ క్షేత్రాధికారి ,బెల్లంపల్లి వారీ ఆదేశాల మేరకు మామిడిగూడ, పెద్ద ధర్మారం, బుగ్గగూడ, చింతగుడా,
గుర్వపుర్ లో అటవీ ఆగ్ని ప్రమాదాల నివారణ గురించి అవగహన కార్యక్రమాలు నిర్వహించినట్టు ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీశాఖ వారు అటవీ రక్షణ లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ లైన్లు చేయడం, ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోవర్ లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ జరిగే నష్టం చాలా పెద్దదని, వణ్య ప్రాణుల అవాసం చెదిరి, విలువైన వృక్ష సంపద కనుమరుగు అవుతుంది అని అందుకే అలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజల లో చైతన్యం వస్తె అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించినా వారు అవుతామని తెలిపారు. అలాగే పశువుల కాపరులు తమ వెంట గొడ్డళ్లు తీసుకెళ్లరాదనీ, చిన్న చిన్న చెట్లను మేత కోసం నరకడం నేరమని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎఫ్ బి ఓ లు శ్రీధర్, యుగెందర్ వివిధ గ్రామల ప్రజలు పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు




యాదాద్రి భువనగిరి /డిసెంబర్03 వుదయం పతినిధి :- మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత మరియు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షల నిమిత్తం హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటయ్య వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి




యాదాద్రి భువనగిరి /డిసెంబర్ 03వుదయం పతినిధి :- మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ వీరుడుకాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బి ఆర్ఎస్ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను రైతుబంధు సమతి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి సైదులు నాయకులు మల్లం సైదులు యాదగిరి, వీరాస్వామి, సాలయ్య, వీరాస్వామి, సుధాకర్, ప్రభుకర్, పరమేష్, వెంకటేష్, ఈద్దయ్య, శ్రీశైలం, సురేష్, అంజయ్య, అంజనేయులు , నరేష్, వెంకటేష్, మహేష్, మధు, మంగమ్మ, అరుణ, శంకరయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల11న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం..



నాగర్ కర్నూల్ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల11న బుధ వారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102 లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి, షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఆరోగ్యశ్రీ, ఏదేని గుర్తింపు కార్డ్ జిరాక్స్ కాపీ,సెల్ ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు .వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# జన్నారంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



జన్నారం,డిసెంబర్ 3(వుదయం విలేఖరి) దివ్యాంగులకు సహాయం చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రోజున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని పోనకల్ ప్రాథమిక పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను దివ్యాంగులందరూ తప్పక వినియోగించుకోవాలని, ఎటువంటి సమాచారం కావాలన్నా తమను సంప్రదించాలని సూచించారు. అనంతరం దివ్యాంగుల చేత కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామన్న,విజయ్ కుమార్,జాజాల శ్రీనివాస్,ఉపాధ్యాయులు నారాయణ,తిరుమల,ఆకర్షణ,సుధాకర్ తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన కోసం అమరుడైన శ్రీకాంత్ చారి

లింగాల డిసెంబర్03(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడే విధంగా ఆకాంక్షిస్తూ ఎంతోమంది అమరులైన వారిలో శ్రీకాంతచారి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడై తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కృషిచేసిన మహా వ్యక్తి అని విశ్వ బ్రాహ్మణుల సంఘం నాయకులు మురళి చారి,నిరంజన్ చారి ప్రసాద్ దేవేందర్ తదితరులు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం లింగాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే విద్య వైద్యం నిరుపేద సమస్యలను పరిష్కారాలను అవుతాయని ,లేదంటే తెలంగాణ ప్రజల బతుకులు నిరుద్యోగుల బతుకులు రోడ్డున పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న సందర్భంలో



శ్రీకాంతాచారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే నిరుద్యోగ సమస్య నిరుపేదల సమస్యలు తొలుగుతాయని ఆయన ఉద్యమంలో ముందుకు వెళ్లి తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా బలిచేసిన మహా వ్యక్తిని వారు అన్నారు. భారతదేశ తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా వాళ్ళు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పేద ప్రజలకు పళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 న చలో బస్ భవన్

# టి. ఎమ్. యు.అధ్యక్షులు ఏ.ఆర్.రెడ్డి.

## అడిగే వాడు లేకుంటే బెదిరించే వాడిదే రాజ్యమా?



నిర్మల్ జిల్లా 3 డిసెంబర్ 2024 (వుదయం ప్రతినిధి) కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఇంత అన్యాయమా. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఆర్టీసీ కార్మికుల రాతలు మారడం లేదు. మేనిపెస్టోలో పెట్టిన హామీలు ఏమయ్యాయి. ఇచ్చిన వాగ్ధానాలు ఏమయ్యాయి. డి. ఏ. ఏరియర్స్ ఏమయినాయి. 2021, పేస్కెల్ ఏమైంది. యాజమాన్యం వేధింపులకు అదుపులేదు. ఇంటి నుండి డిపోకు డ్యూటీ కి వెళ్తేనే స్టాఫ్ కు టికెట్ కొడుతున్నారు. టికెట్ కొట్టకపోతే డ్యూటీ కండక్టర్ కు మేములు ఇస్తున్నారు. అడిగే వాడు లేక యూనియన్ నాయకులు లేకా కార్మికుల పరిస్థితి అదోగతి ఉంది. ప్రతి సభలో మంత్రిగారు మాట్లాడతారు ఇంత మంది మహాలక్ష్మీలు ప్రయశ్నించారు మహిళలను కోటీశ్వరులను చేస్తాము అంటారు. మరి మహాలక్ష్మీలను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ కార్మికుల పరిస్థితి ఆలోచించారా. గౌరవ మంత్రివర్యులు ప్రతిసారి చెపుతాడు,3500 మంది డ్రైవర్ కండక్టర్లను భర్తీ చేస్తామంటాడు. ఇప్పటికి దాని ఊసెలేదు. ఉన్న కార్మికులతో పని భారం పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బస్సులో డ్రైవర్ కండక్టర్ల పై దాడులు జరిగిచున్నాయి. వారికి ఏమయినా న్యాయం చేసారా. బస్సు ఆపలేదనో ఏవో కారణాల వల్ల ట్విట్టర్ పిర్యాదు వస్తే కండక్టర్ డ్రైవర్ల పైన వనిష్మెంట్లు, ఛార్జ్ షీట్లు,ఇంక్రిమెంటులు బ్యాకు. కాని వాటి గురించి విచారణ చేపట్టారా. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నరు. నీ కోసం జరిగే పోరాటం లో నువ్వు పాల్గొనక పోతే బానిసత్వానికి నువ్వే కారణమవుతావు. ఇకనైనా మేలుకో నీ హక్కుల కొరకు నువ్వే పోరాడు. ఇప్పుడు పోరాడకపోతే ఎప్పుడు నీతో కాదు. ఈ పోరాటం నీ జీవతానికి మలుపు కావాలి. ప్రతి ఒక్క కార్మికుడు ఇది నా స్వంత పని అని స్వచ్ఛందంగా డిసెంబర్ 5 రోజు చలో బస్ భవన్ లో పాల్గొనాలి. రాష్ట్రం మొత్తం నలుమూలనుండి కార్మికులు తరలి రావాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.ఆర్.రెడ్డి. తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



కాసిపేట డిసెంబర్ 3 ( వుదయం విలేకరి) మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వికలాంగులకు చేయూతనందిస్తూ ఆదుకోవలసిన బాధ్యత సమాజం పై ఉందన్నారు. కాసిపేట ఇంక్లైన్ 2 వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్ ఆధ్వర్యంలో సింగరేణి తరపున వారికి ఉచితంగా లంచ్ బాక్సులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భోగే పోశం మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వికలాంగుల మండల కార్యదర్శి కంచర్ల రాజమల్లు మాట్లాడుతూ వికలాంగులకు సంబంధించిన పెన్షన్, సదరం సర్టిఫికెట్ వంటి సమస్యలు ఏమైనా ఉంటే యూనియన్ దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.
అనంతరం ఏపీఎం వెంకటేష్ మాట్లాడుతూ, వికలాంగులు అందరూ స్వయం సహాయక సంఘాల్లో ఉండి ప్రభుత్వం నుండి అందించే పథకాలను, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భార్గవ్ కాసిపేట ఇంక్లైన్ 2 వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్ ఎపియం, మదర్ థెరిసా వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు భోగే పోశం, కార్యదర్శి కంచర్ల రాజమల్లు, కోశాధికారి నగురారపు సుమన్, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దు

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు సన్న రకానికి 500ల రూపాయల బోనస్ అందిస్తుందని, రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోనినాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామా రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...
... నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆయన ఆరా తీశారు. రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని, ట్రాన్స్‌ఫోర్ట్, గోనె సంచులు, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులు తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యం అమ్మి నష్టపోవద్ద అని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
వరి ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు అసౌకర్యం జరగకుండా వెంటనే రైస్ మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులకు కీలక సూచనలు చేశారు. తక్కువ రేటుకు అమ్ముకోవద్దు అని తెలిపారు.
ప్రభుత్వం ద్వారానే అమ్ముకోవచ్చని పూర్తి గిట్టుబాటు ధర తో పాటు సన్న రకానికి 500ల బోనస్ లభిస్తుందన్నారు. తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి అందుకు మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని వెంటనే సరి చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వహణకులు రైతులు తదితరులు ఉన్నారు.

# మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన జిల్లా మాలలకు కృతజ్ఞతలు

## జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా మాల సంఘం చైర్మన్ నకుమాళ్ళ లక్ష్మీనారాయణ

## జిల్లా మాల సంఘం అధ్యక్షుడు కారంగుల వసంతరావు

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03( వుదయం ): మాలల సింహ గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి మాల సోదర సోదరీమణులకు ముఖ్యంగా మాల యువతకు ప్రతి ఇంటినుండి స్వచ్ఛందంగా కదిలి వచ్చిన మాలలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ నకుమ్మాళ్ళ లక్ష్మి నారాయణ జిల్లా అధ్యక్షులు వసంతరావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది మంది మాలలు హాజరై మాలల ఐక్యతకు మద్దతు తెలిపారని,మాలలు తక్కువ ఉన్నారని ప్రచారం చేసే వాళ్లకి మరియు భావించే రాజకీయ పార్టీలకు ఈ సభ చెంపపెట్టు లాంటిది అని అన్నారు. ఇకపై మాలలు మన హక్కుల కోసం ఇలాగే కలిసి పోరడాలని సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వం స్థాపనకు ఇది గొప్ప ప్రారంభం మాత్రమే రాజ్యాంగ పరిరక్షణ కోసం,దళితుల హక్కుల కోసం, రిజర్వేషన్ ల పరిరక్షణ కోసం, స్వాభిమానం కోసం మాలల సింహగర్జన సభ జరిగిందని ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగములోని ఆర్టికల్ 341 కు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమాని ఎస్సీ వర్గీకరణ ఆశాస్త్రీయంగా ఎస్సీ రిజర్వేషన్ ఎత్తివేతలో భాగమే ఈ వర్గీకరణ తీర్పుఅని,ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగల ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోజే ఏ సి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమద్దెల నారాయణ. గౌరవ సలహాదారుబొల్లం విజయ్ కుమార్,సీనియర్ దళిత నాయకులు ముద్దం ప్రభాకర్ సీనియర్ న్యాయవాది, గౌతం కృష్ణ మానాలకొప్పుల వెంకటరమణ ,పులి గోవర్ధన్, కంటే అంజయ్య ,కడమండ్ల కమలాకర్, సీనియర్ నాయకులు మగ్గిడి వెంకట్ నరసయ్య అడ్వకేట్ నేరెళ్ల శ్రీధర్ అడ్వకేట్ ,మేకల తుకారాం, కోడిపెల్లి సురేష్ ,ఉయ్యాల శోభన్, రాజిరెడ్డి సూర్య పత్రిక, ఉరుమడ్ల లక్ష్మణ్ నెల్లుట్ల ప్రభాకర్ సాల్మన్ బండి లక్ష్మీరాజం రాజనాల మధు ముద్దమల్ల స్వామి నల్ల శ్యామ్ సూరమళ్ళ సతీష్ కొనగంటి రాజయ్య చేనేళ్ల సుమన్ మద్దెల రాజశేఖర్ మేకల పితాంబరు, ఊరుమడ్ల తిరుపతి అనంతుల లక్ష్మణ్ గుడిసెల రవి పులి చంద్రయ్య సుధాకర్ రంగాపేట్ ఆనందం, అశోక్ కొలువై ఉయ్యాల కిషన్ ఎండబెట్ల ప్రసాద్ కూనమల్ల సుమన్ నెల్లుట్ల ప్రభాకర్ చెంగిలి గంగాధర్ గుర్రం రత్నాకర్ ఎలుక కమలాకర్ మహిళా నాయకురాలు దాసం రాని కళ్యాణి కళాకారులు పలిగిరి రాజేందర్ బత్తుల నరేష్ అల్లిపూర్ సుమన్ జగిత్యాల పట్టణ యువ నాయకులు నరేందర్ సంకె మహేష్ ఎలుమాద్రి కిషోర్ కారంగుల రాము కంటే కృష్ణ చైతన్య కడమండ కుమార్ రాకం అమర్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరసన

- పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి
- ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే మధ్యాహ్న భోజనంలో నాణ్యతలోపం
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు






జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03( వుదయం ) :మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ఆరోపించారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి నిరసనగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులతో కలిసి జిల్లా విద్యాశాకారికి కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయూటీసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం అమలైనప్పటి నుండి వంట చేస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పెరుగుతున్న ధరల అనుగుణంగా విద్యార్థి మెస్ చార్జీలు పెంచడం లేదని , విద్యార్థికి 25 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఒకవైపు సొంత డబ్బులతో నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, గ్యాస్ సిలిండర్, కోడిగుడ్లు కొనుగోలు చేసి వండుతున్నారని గత ఐదారు నెలల నుండి బిల్లులు రావడంలేదని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయిలో అధికారులను నిలదీస్తే మొత్తం బిల్లులను పంపామని ఎస్ టి ఓ ఆఫీసులో పెండింగ్లో ఉందని దాటవేస్తున్నారని మండిపడ్డారు. బిల్లులకోసం నిలదీస్తే ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చేతులెత్తేస్తున్నారు మరోవైపు మెయిన్ ప్రకారం ప్రతిరోజు వంటలు చేయమని ఉపాధ్యాయులచే ప్రభుత్వ అధికారులచే ఒత్తిడీలు తీసుకువచ్చి పని నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇస్తున్న మూడు వందల రూపాయల తోటి కాలం వెళ్ళదీస్తున్నారని చెబుతూ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఓడించామని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఎన్నికలలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పదివేల రూపాయల వేతనం అందించి జీవో రూపకంగా తీసుకురావాలన్నారు. వారంలో మూడుసార్లు విద్యార్థులకు కోడిగుడ్లు అందించాలని ఒత్తిడి తెస్తున్నారని ప్రభుత్వం కేవలం ఒక గుడ్డుకు ఐదు రూపాయలు అందిస్తుంటే మార్కెట్లో ఏడు రూపాయలు ఉందని, రెండు రూపాయలు అదనంగా కొని తేవడం వల్ల వంట కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 25 రూపాయలు పెంచాలని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలని, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనె, గ్యాస్ సిలిండర్ సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కటించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మరో పోరాటానికి ఉద్యమి0చి సమ్మె చేస్తామని రాములు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ముక్రం ,ఉపాధ్యక్షులు వెన్న మహేష్ , నాయకులు మునుగోరి హనుమంతు, అంకుష్, భూమయ్య, పూల సరస్వతి, శారద, భాగ్య, పద్మ ,హైమద్ బేగం, లత, రాధ, గంగవ్వ, లక్ష్మి, సంధ్య, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి) దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది విజయానికి ఏమాత్రం అడ్డుకాదని అన్నారు. ఎంతో మంది దివ్యాంగులు కష్టపడి ఎన్నో విజయాలు సాధించారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రిక్రూట్మెంట్కు 2% రిజర్వేషన్, పెన్షన్ అందిస్తుందని ఈ అవకాశాలను పూర్తిగా స్థాయిలో వినియోగించుకోవాలి అన్నారు. మండల స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. 2016 చట్టం, 92 ప్రకారం దివ్యాంగులను కించపర్చినా, అవమానించిన, భయపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం 6 నెలల నుండి 5 సం.ల వరకు జైలుశిక్ష లేదా చర్యలు చేపట్టబడతాయని అన్నారు. ఈ విషయంపై మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సమయంలో సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో సులభంగా ఓటు హక్కు వినియోగించడానికి ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాక దివ్యాంగులు (అంధులు)తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకునేలా వారికి ప్రత్యేకంగా 'బ్రెయిన్ లిపి' సౌకర్యం కూడా అందించబడిందనీ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఉన్నాయని, ఎక్కడ ర్యాంపులు లేనిపక్షంలో ఆ కార్యాలయాల జాబితా తయారు చేసి, ర్యాంపులు,వీల్ చైర్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పాదాల్లేకుండా ఒక శారీరకంగా అంగవైకల్యమైన వ్యక్తి మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించి, అత్యున్నత శిఖరాన్ని చేరుకోవడాన్ని తెలిపారు. మీరు కూడా మానసిక బలంతో జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పారాలింపిక్స్లో భారత్ 29 పతకాలు గెలుచుకుని 18వ స్థానంలో నిలిచిందని అన్నారు. దివ్యాంగులు శారీరక పరిమితులు లేకుండా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. కాబట్టి మానసిక బలంతో మీరు కూడా జీవితంలో ఉన్నతమైన స్థాయిని చేరుకోవచ్చని అన్నారు. జిల్లాలో పోలీసు శాఖ 365 రోజులు మీకు మద్దతుగా ఉంటుందని, మీ గౌరవాన్ని దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు స్టేషన్లలో మీ సౌకర్యం కోసం అన్ని సౌకర్యాలు. ఏర్పాటు చేస్తామని అన్నారు. మానసికంగా బలంగా ఉండి, జీవితంలో విజయాన్ని సాధించాలని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో చెస్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందిన వీరేష్, అర్చన, మాధవ్కు అలాగే జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో గెలిచిన 26 మంది దివ్యాంగులకు ప్రైజ్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉపాధి హామీ దివ్యాంగ కూలీలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, డి.డబ్లు.ఓ సుధారాణి, డి సి పి ఓ నరసింహ, దివ్యాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ చంటి బాబు, సి.డీ.పి.ఓ లు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు చిరు వ్యాపారాలలో వ్యాపారవేత్తలుగా ఎదగాలి





సంగారెడ్డి జిల్లా డిసెంబర్03(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పట్టణం శాంతినగర్ లోని సఖి స్లం సమైక్య విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పి.రాములు నేత సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న పావుల వడ్డీ రుణాలతో సమిష్టిగా వ్యాపారాలను ప్రారంభించి భవిష్యత్తులో పెద్ద పెద్ద వ్యాపారవేత్తలుగా తయారు కావాలని అదేవిధంగా జహీరాబాద్ పట్టణాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని పొదుపు సంఘాలలో ఉన్న మహిళలందరూ ఆర్థికంగా పుంజుకోవాలని దీనితోపాటు వివిధ రంగాలలో అగ్రగాములుగా నిలవాలని తమ కుటుంబంలో పిల్లలకు చక్కటి చదువులు చదివించి వారి భవిష్యత్తు ఎదుగుదలకు కృషి చేయాలని ఖాళీ సమయాలలో మహిళలు ఇరుగుపొరుగు వారితో అనవసరపు సమావేశాలు పెట్టుకోకుండా తమ పరిసర ప్రాంతాలలోని ఖాళీ స్థలాలలో పూల మొక్కలు పళ్ళ మొక్కలు తీగ కురలు కాయకూరలు ఆకుకూరలు ఇలాంటివి పెంచుకోవాలని ఇలాంటి పేరటి మొక్కలతో మనకు తెలియకుండానే ఆర్థిక పరిస్థితి మెరుగుపడి కొద్ది మేరకు ఖర్చు తగ్గుతుందని అదేవిధంగా ఖాళీ సమయాలలో చదువుకున్న ఒక మహిళ చదువురాని ఇంకొక మహిళకు చదువు నేర్పి పూర్తిస్థాయి అక్షరాస్యతను సాధించుటకు కృషి చేయాలని మాట్లాడారు కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు అనిత సఖి స్లం సమైక్య ఆర్పి మాధవి సఖిస్లం సమైక్య నూతన అధ్యక్షురాలు వహీదా బేగం కార్యవర్గ సభ్యులు అఫ్రోజ్ రాయిపల్లి సుష్మ శ్రావణి బాగిల్ కేర్ మీరా తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలకు స్థలం కేటాయించాలి

## టిడిపి మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్



బెల్లంపల్లి, డిసెంబరు03 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాల కొన్నేళ్లుగా అద్దె భవనంలో అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నరని వారిని దృష్టిలో పెట్టుకొని బాలుర గురుకుల పాఠశాలకు ప్రభుత్వం భూమి కేటాయించాలని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మంగళవారం నాయబ్ తహశీల్దార్ ప్రసాద్కు వినతిపత్రం సమర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల నడుస్తుందని పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 440 మంది విద్యార్థులు ఉన్నారని సరైన సదుపాయాలు లేక ఇంటర్ చదివే విద్యార్థులు తాండూర్ అడ్మిషన్ అయినా 35 మంది విద్యార్థులు చెన్నూరులో చదువుతున్నారని అన్నారు. అందువల్ల తెలుగు దేశం పార్టీ తరుపున అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకురావాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమి పూజ చేశారు. అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రెమ్ సాగర్ రావు లక్షెటి పెటలో సమీక్రృత గురుకుల పాఠశాల కోరకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ జిల్లా కలెక్టర్ అధికారులు చొరవ తీసుకొని తాండూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టలని కోరారు. లేని యెడల తెలుగు దేశం పార్టీ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జహీరాబాద్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

## ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి...



సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్ డిసెంబర్03(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన వైఫల్యాలను ఎండగడుతూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహించిన బైక్ ర్యాలి విజయవంతంగా జహీరాబాద్ అసెంబ్లీ పరిధిలో నిర్వహించిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జహీరాబాద్ ప్రాంతంలో చెరుకు రైతులను అధికంగా వున్నప్పటికీ ఇక్కడ వున్నా చెరుకు రైతులకు మద్దతుగా నిలవకుండా ఇక్కడ రైతుల భూములను కూడా ఫార్మా కంపెనీ కోసం లాక్కోవడం తెలంగాణ రైతాంగాన్ని అలాగే చెరుకు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వున్నా చిత్త శుద్ధి తేటతెల్లం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు కోసం నారింజ ప్రాజెక్ట్ వున్నప్పటికీ కనీసం జహీరాబాద్ ప్రాంత ప్రజలకు నిరుపయోగంగా మారడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుతం ఈ జిల్లా నుండి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహ జహీరాబాద్ ప్రాంతలో ఇప్పటికే వాయుకాలుష్యంతో ప్రజలు సతమతం అవుతున్న కూడా వారి ఆరోగ్యం పట్ల ఎలాంటి ఆలోచన లేకుండా ఇక్కడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం ఇక్కడ మంత్రిగారు ఈ ప్రాంత ప్రజలపై చూపిస్తున్న ప్రేమకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రాంతలో ఇటీవలే వక్ఫ్ బోర్డు కూడా భూములు అక్రమించినట్లుగా వార్తలు రావడం రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములన్నీ వక్ఫ్ అధీనంలోకి వెళ్ళడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మహాలక్ష్మి పేరుతో మహిళలకు తులం బంగారం పేరు చెప్పి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు.

ఉచిత విద్యుత్ పేరుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం అని చెప్పి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్నె అంధకారంలోకి నెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కార్యక్రమ ఇంచార్జి శ్రీ గొల్ల భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, బక్కయ్య గుప్తా, పూల సంతోష్, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, మండల అధ్యక్షులు దుర్గయ్య, విశ్వనాథ్, వైద్యనాథ్, ఓం కార్, శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు అనిల్, సీనియర్ నాయకులుబండి వెంకట్, బొగ్గుల సంతోష్, మల్లేష్, సురేష్, అప్పం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# ఫోన్ పోతే..సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి


## - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




హనుమకొండ, డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) : సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్ సతీష్, హెూమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# బిజినెస్









## చమురు ఉత్పత్తులపై విండ్‌ఫాల్ టాక్స్ రద్దు




చమురు ఉత్పత్తులపై మోడీ సర్కార్ విండ్‌ఫాల్ టాక్స్‌ను రద్దు చేసింది. పెట్రోల్, డీజిల్, ఎవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, ఇతర చమురు ఉత్పత్తుల ఎగుమతులపై విధిస్తున్న విండ్‌పాల్ ట్యాక్స్‌ను రద్దు చేయడం ద్వారా రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఒఎన్‌జిసి సంస్థలకు ఆదాయాలు పెరగనున్నాయి.

సోమవారం ఈ పన్నులను ప్రధాన మంత్రి కార్యాలయం సమీక్షించి నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. చమురు ఉత్పత్తుల ఎగుమతులపై 2022 జులై 1 నుంచి కేంద్రం విండ్‌ఫాల్ టాక్స్ అమలు చేస్తోంది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగినప్పుడు ఆయా కంపెనీలకు పెద్దఎత్తున లాభాలు వస్తాయి. ఆ సమయంలో విధించే పన్నునే విండ్‌ఫాల్ ట్యాక్స్‌గా పేర్కొంటారు. రెండు వారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకోసారి ఈ పన్నులను కేంద్రం సమీక్షిస్తోంది. అంతర్జాతీయంగా చమురు ధర గత కొన్ని నెలలుగా 72–75 డాలర్ల మధ్య కదలాడుతోంది.

## పాతాళానికి రూపాయి

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ చరిత్రలో ఎప్పుడూ లేని స్థాయిలో పతనం అయ్యింది. సోమవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 84.73 కనిష్ట స్థాయికి దిగజారింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ విలువ. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణాంకాలు రూపాయి విలువను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. మరోవైపు అమెరికాకు ట్రంప్ అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత పరిస్థితి మరింత కఠినంగా మారింది. బ్రిక్స్ దేశాలపై 100 శాతం టారిఫ్ పన్నులు ఉండొచ్చన్న సంకేతాలు రూపాయిని మరింత పడిపోయేలా చేసింది. ఇప్పటికే డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకు పోతున్నారు. మరోవైపు చమురు ధరలు పెరగడమూ, భారత ఎగుమతులు పడిపోవడం, వాణిజ్యలోటు పెరగడం, ఇతర విదేశీ చెల్లింపుల భారం రూపాయి విలువను అధ:పాతాళానికి జారుకునేలా చేస్తున్నాయి. భారత తయారీ రంగం నేలచూపులు చూడటం, జీడీపీ అంచనాలను చేరకపోవడం, ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకం నిల్వలు క్రమంగా తరిగి పోవడం తదితర అంశాలు ప్రతికూలతను పెంచాయి. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.59 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84.73 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు అదే స్థాయిలో ముగిసింది. రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థలో ప్రమాదకర ఘంటికలు మోగుతోన్న వేళ.. రూపాయి పతనం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ట్రంప్ టారీఫ్‌లతో బ్రిక్స్ దేశాలకు ముప్పు



అమెరికా డాలర్‌కు దూరంగా ఉంటే బ్రిక్స్ దేశాలు 100 శాతం టారిఫ్‌లను ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికను ఆర్‌బిఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు విమర్శించారు. ఈ పరిణామం బ్రిక్స్ దేశాలకు ముప్పులాంటిదన్నారు. ఆర్థిక సవాళ్ల కారణంగా దాని సాధ్యత, చట్టబద్ధతపై మరింత స్పష్టత రావాల్సి ఉందన్నారు. ట్రంప్ టారీఫ్ విధానానికి అమెరికా చట్టం అనుమతిస్తుందో లేదో చూడాలన్నారు. యుఎస్ డాలర్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడంలో బ్రిక్స్ దేశాల్లో అంతర్గత విభేదాలు ఉన్నాయన్నారు. భారత్, రష్యా, చైనా, బ్రెజిల్‌లను కలిగి ఉన్న తొమ్మిది సభ్య దేశాలు అమెరికా కరెన్సీ ప్రత్యామ్యాయానికి చొరవ తీసుకోవాలన్నారు. బ్రిక్స్‌లోని కీలక దేశాలు రష్యా, చైనా కొన్ని రోజులుగా ప్రత్యామ్నాయాన్ని కోరుతున్నాయన్నారు. భారత్ ఇప్పటి వరకు ఈ చర్యలో భాగం కాలేదన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పన్ను వసూళ్లు భేష్



తెలుగు రాష్ట్రాల్లో పన్ను వసూళ్లు మెరుగ్గా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ మిథాలి మదుస్మిత అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1,21,000 కోట్ల ఆదాయపు పన్ను వసూళు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే రూ.59,000 కోట్లు వసూళ్లు చేసినట్లు తెలిపింది. గతేడాదితో పోల్చితే తెలంగాణలో 15 శాతం వృద్ధి చోటు చేసుకుందన్నారు. అయితే తెలంగాణతో పోల్చితే ఆంధ్రలో అంత ఆశాజనకంగా లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఎఫ్‌టిసిసిఐ ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మిథాలి మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో నిర్దేశించుకున్న పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుతామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు రెండు రాష్ట్రాల్లో రూ.2 లక్షల కోట్ల పన్ను వసూళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇందులో కొన్ని వివాదంలో ఉన్నాయని తెలిపారు.

ప్రపంచంలోనే భారత్ అత్యంత ప్రగతిశీల పన్ను విధానం గల దేశమన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, ప్రభుత్వ వ్యయాల కోసం ఎక్కువ ఆదాయాన్ని రాబట్టడం తమ కర్తవ్యమన్నారు.

## ఈ ఎయిర్ టెల్ రీఛార్జ్ ప్లాన్ మీ కోసమే!



ఒకప్పుడు ఫోన్లో ఏదైనా చిన్న వీడియో, ఫైల్, ఫొటోస్ డౌన్లోడ్ చేయడానికి మొబైల్ డేటా అవసరం ఉండేది. అప్పట్లో మొబైల్ డేటా చాలా ఖరీదైనదిగా ఉండేది. దీంతో అవసరం ఉన్నప్పుడు మొబైల్ డేటాను వాడుకొని మిగతా సమయంలో నెట్ ఆఫ్ చేసుకునేవారు. కానీ, ఎప్పుడైతే జియో టెలికం రంగంలోకి ప్రవేశించిందో ఇది మరింత సులభంగా అయిపోయింది. ఇటీవల టెలికాం సంస్థలు రీఛార్జ్ ప్లాన్లు పెంచిన విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగానే అనేక టెలికాం సంస్థలు తమ కస్టమర్లను ఆకర్షించుకోవడానికి అనేక కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎయిర్ టెల్ ప్రవేశపెట్టిన రూ.1199 ప్లాన్ గురించి పూర్తిగా తెలుసుకుందాం. ఎయిర్‌టెల్ రూ.1199 ప్లాన్. డేటా: ఈ ప్లాన్‌లో మొత్తం 210%+దీ% డేటాను అంటే 2.5GB డేటాను ప్రతిరోజూ పొందొచ్చు. వాలిడిటీ: ఈ ప్లాన్ వాలిడిటీ 84 రోజులు. కాలింగ్: ఇందులో అపరిమిత వాయిస్ కాల్స్ సౌకర్యం లభిస్తుంది. ఎస్ ఎం ఎస్: ప్రతిరోజూ 100 ఉచిత SMSలను పంపవచ్చు. ఓటిటి సబ్‌స్క్రిప్షన్: ఇది అమెజాన్ ప్రైమ్ 3 నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్, వింక్ మ్యూజిక్‌కి ఉచిత యాక్సెస్‌ను కూడా పొందుతుంది.


airtel

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్..

దేశంలోని ప్రజలందరూ పండగలు, పెళ్ళిళ్ళు అంటూ అనేక సంధర్భాల్లో బంగారం కొనుగోలు చేస్తూనే ఉంటారు. ధర ఎంత అయినా ఉండని సందర్భాన్ని బట్టి కొనుగోలు చేస్తారు. అయితే బంగారం ధరలు స్థిరంగా అసలు ఉండవు. ధరలు రోజురోజుకి పెరుగుతూనే ఉంటాయి. ఒకసారి ధరలు పెరుగుతే మరోసారి తగ్గుతాయి. ఈ క్రమంలో బంగారం కొనడానికి ప్రజలు వెనకడుతారు. బంగారం ధరల్లో ప్రతిరోజు హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. నిన్నటి తో పోల్చుతే ఈరోజు అనగా డిసెంబర్ 2వ తేదీ సోమవారం నాడు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాము రూ. 7,1490లు ఉంటె.. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ. 7,7990లుగా ఉంది. ఇప్పుడు దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో, తెలుగు రాష్ట్రాల్లో బంగారం తాజా ధరలను తెలుసుకుందాం.

## శత వసంతాల మాలపల్లి నవల

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే.సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, "మాలపల్లి" అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, "సహ పంక్తి భోజనాలు" నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటి తమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘ టితం కావాలని, పోరాటా లకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లూరు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల. 1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని



ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి" అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది.ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షివిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు.

గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూ రు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

# జాతీయం – అంతర్జాతీయం

## కొనసాగుతున్న ఫెంగల్ తుపాను బీభత్సం



చెన్నై : తమిళనాడు, పుదుచ్చేరిలో ఫెంగల్ తుపాను బీభత్సం కొనసాగుతోంది. తమిళనాడులో తిరువన్నమలై పట్టణం అన్నమలైయర్ హిల్ వద్ద ఆదివారం సాయంత్రం నివాస భవనంపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో భవనంలో ఉన్న ఏడుగురిలో ఐదుగురి మృతదేహాలను సోమవారం వెలికితీశారు. మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతుల్లో ఒక మహిళ, ఒక చిన్నారి ఉన్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఈ భవనంలో రాజ్‌కుమార్, మీనా దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. మీనా సోదరుడి మరో ముగ్గురు పిల్లలు కూడా వీరితో కలిసి ఉంటున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలతో పాటు స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. చెన్నై ఐఐటికి చెందిన సాంకేతిక నిపుణులు కూడా వీరికి సహాయం చేస్తున్నారు. తమిళనాడు నీలగిరి జిల్లా ఊటీ నొండిమేడు వద్ద భారీ వర్షాల కారణంగా బలహీనపడిన ఇళ్లు సోమవారం తెల్లవారుజామున కూలిపోయిందని, ప్రమాదంలో 45 ఏళ్ల ఆరుముగం మరణించాడని అధికారులు తెలిపారు. తమిళనాడులోని విల్లుపురం, కళ్లకురిచ్చి, తిరువణ్ణామలై జిల్లాల్లో దాదాపు 1,29,000 హెక్టార్లలో పంటలు నీట మునిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోమవారం తెలిపారు. తుపాను నష్టంపై సమగ్ర నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని, నష్టపోయిన వారందరికీ సాయం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో సోమవారం కూడా వర్షాలు కురిసాయి. విల్పురం జిల్లాలో వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు మునిగిపోయాయి. రైల్వే ట్రాక్‌లపై నీరు నిలిచిపోవడంతో కొన్ని రైళ్లను రద్దు చేశారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రిష్ణగిరి జిల్లా ఊతరగరై, పోచంపల్లి తాలుకాల్లో భారీ వర్షాలకు రోడ్లపై నీరు ఉధృతంగా ప్రవహించింది. జాతీయ రహదారులకు అనుసంధానం తెగిపోయింది. ఉత్తంగరై హైవేపై పక్కన నిలిపి ఉంచిన బస్సులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ రెండు తాలుకాల్లో మంగళవారం కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ జిల్లాల్లో అన్నామలై యూనివర్శిటీ పరీక్షలను వాయిదా వేసింది. పుదుచ్చేరిలోనూ వర్షాల కారణంగా నలుగురు మరణించారని ముఖ్యమంత్రి ఎన్ రంగసామి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొరికి రూ 5 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద 3.54 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు సహాయం అందజేస్తామని ప్రకటించారు. బ్యాంక్ ఖాతాలకు నేరుగా జమ చేస్తామని తెలిపారు. ఈ నెల 3, 5 తేదీల్లో జరగాల్సిన పరీక్షలను పుదుచ్చేరి యూనివర్శిటీ రద్దు చేసింది. తాజా తేదీలను త్వరలో ప్రకటిస్తామని అసిస్టెంట్ రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నెల 6 నుంచి జరగాల్సిన పరీక్షలు యధావిధిగా జరుగుతాయని చెప్పారు.

## కావాలనే మానవతా సాయాన్ని అడ్డుకుంటున్న ఇజ్రాయిల్



గాజా : పాలస్తీనియన్ల కోసం గాజాలోకి వస్తున్న మానవతా సాయాన్ని కావాలనే ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని నార్వే శరణార్థుల మండలి విమర్శించింది. ప్రతి వారం గాజాకు 25 ట్రక్కుల వరకు సరఫరాలు అవసరం కాగా, కేవలం 10 లేదా 11 ట్రక్కులు మాత్రమే వస్తున్నాయని తెలిపింది. ప్రతి వారం గాజాలోకి చాలా తక్కువగా సహాయక ట్రక్కులు ప్రవేశించేలా చూస్తూ, ప్రజలను చలిలో వుంచి, ఆకలి దప్పులతో మరణించేలా చూడడం ఇజ్రాయిల్ లక్ష్యంగా వుందని విమర్శించింది. వరుసగా సహాయ కాన్వారులపై దాడులు కొనసాగుతుండడంతో ప్రస్తుతానికి సహాయం పంపడాన్ని ఆపివేస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ పేర్కొంది. ఈ పరిస్థితుల్లో రాఫా సరిహద్దు క్రాసింగ్‌ను తిరిగి తెరిపించే ప్రతిపాదనపై కైరోలో ప్రత్యర్థి పాలస్తీనా గ్రూపులు ఫతా, హమాస్ చర్చిస్తున్నాయి. మరోవైపు ఉత్తరాన జాబాలియా శరణార్థ శిబిరంపై, దక్షిణాన అబసన్ అల్ కబీరా శిబిరంపై దాడులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గాజాలో సగటున ప్రపంచంలోనే ఎక్కడా లేని రీతిలో బాల వికలాంగులు వున్నారని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఏడాదికి పైగా కొనసాగుతున్న దాడుల కారణంగా గాజాలో లక్షల సంఖ్యలో చిన్నారులు అవయవాలు కోల్పోయి జీవచ్ఛవంగా బతుకీడుస్తున్నారని పేర్కొంది. చాలామందికి అనస్తీషియా లేకుండానే సర్జరీలు చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని, చిన్నారుల బాధలు వర్ణనాతీతమని యుఎన్ చీఫ్ గుటెరస్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలను కైరో కాన్ఫరెన్స్‌లో ఆయన డిప్యూటీ చదివి వినిపించారు.

## అదానిపై ప్రధాని మౌనం వీడాలి



న్యూఢిల్లీ: అదాని ముడుపుల వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అదాని గ్రూప్ లంచంపై చర్చించాలని, ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం కూడా దద్దరిల్లాయి. ప్రభుత్వం చర్చకు ముందుకు రాకపోవడంతో%ూ% నిమిషాల్లోనే లోక్‌సభ, రాజ్యసభ మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. వెంటనే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అదాని అంశంపై ప్రధాని స్పందించాలంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్షాల ఆందోళన నడుమ ప్రశ్న అడిగేందుకు అనంతపురం ఎంపి అంబికా జి లక్ష్మీనారాయణను స్పీకర్ ఓం బిర్లా పిలిచారు. ఆయన ప్రశ్నకు కేంద్ర స్కిల్‌శాఖ మంత్రి జయంతి చౌదరి సమాధానం చెప్పారు. వెంటనే లక్ష్మీనారాయణ అనుబంధ ప్రశ్న అడిగారు. దానికి సమాధానం చెప్పిన తరువాత, సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ కోస్టల్ షిప్పింగ్ బిల్లును ప్రవేశపెట్టారు.

అనంతరం సభను వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రారంభిస్తూ ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన 20 వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. అనంతరం సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేసిన ఆయన, తిరిగి ప్రారంభమైన సభను రెండు నిమిషాల్లోనే మంగళవారానికి వాయిదా వేశారు. నాలుగు రోజుల్లో కేవలం 54 నిమిషాలు లోక్‌సభ, 75 నిమిషాలు రాజ్యసభ కార్యకలాపాలు జరిగాయి. శీతాకాల సమావేశాలు ప్రారంభమైన వారంలో%ూ% అతి తక్కువ పనిగా నమోదైంది. గత సోమవారం కేవలం ఆరు నిమిషాల పాటే లోక్‌సభ కార్యకలాపాలు జరగ్గా, బుధ, గురువారాల్లో రోజుకు 14 నిమిషాలు, శుక్రవారం 20 నిమిషాలు మాత్రమే జరిగాయి. రాజ్యసభలో గత సోమవారం 33 నిమిషాలు కార్యకలాపాలు జరగ్గా, బుధవారం 13 నిమిషాలు, గురువారం 16 నిమిషాలు, శుక్రవారం 13 నిమిషాలే నమోదయ్యాయి.

## తీవ్ర ఆందోళనకర అంశం

అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయంలో భద్రతా నిబంధనలను ఉల్లంఘించి ఆందోళనకారులు ప్రవేశించడాన్ని 'తీవ్ర ఆందోళన కలిగించే సంఘటన' గా విదేశాంగ శాఖ సోమవారం వ్యాఖ్యానించింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ దౌత్య, కాన్సులర్ కార్యాలయాలు దాడులకు లక్ష్యంగా కాకూడదని పేర్కొంది. దౌత్య కార్యాలయాల పవిత్రతను పరిరక్షించడానికి భారత్ కట్టుబడి వుందని విదేశాంగ శాఖ పునరుద్ఘాటించింది. ఈ పరిస్థితుల్లో భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలకు భద్రతను పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన జారీ చేసింది. గత నెల 25న ఇస్కాన్ నేత చిన్మరు దాస్‌ను అరెస్టు చేయడంపై హిందూసంఘర్ష్ సమితికి చెందిన ఆందోళనకారులు సోమవారం అగర్తలాలో అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయంలోకి బలవంతంగా చొరబడ్డారు. బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని లాగివేసి, అక్కడున్న దౌత్య కార్యాలయ బోర్డును ధ్వంసం చేశారు. కొంతమంది నేతలు అసిస్టెంట్ హై కమిషనర్‌కు మెమొరాండం అందచేశారు. ఈలోగా భద్రతా సిబ్బంది వచ్చి బయటకు పంపివేశారు.

## తుఫాను బాధితులను ఆదుకుంటాం



న్యూఢిల్లీ : ఫెంగల్ తుఫాను తమిళనాడుని అతలాకుతలం చేసింది. ఈ తుఫాను వల్ల 14 జిల్లాల్లో 1.5 కోట్ల మంది ప్రజలపై ప్రభావం చూపిందని, 2.11 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయని వీటి పునరుద్ధరణకు పునరావాసాల పనుల కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) నుండి రెండు వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని తమిళనాడు సిఎం స్టాలిన్ కోరారు. ఆయన మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ తుఫాను వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయడానికి కేంద్ర బృందాన్ని నియమించాలని స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తమిళనాడు సిఎం ఎం.కె స్టాలిన్‌కు ఫోన్ చేశారు. ఫెంగల్ తుఫాను వల్ల నష్టపోయిన తమిళనాడుకు అన్నివిధాలా సాయం అందిస్తామని మోడీ స్టాలిన్‌కు హామీ ఇచ్చారు. కాగా, భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని నీలగిరి జిల్లాలోని అన్ని పాఠశాలనను మూసివేస్తున్నట్లు ఆ జిల్లా మెజిస్ట్రేట్ లక్ష్మీ భవ్య మంగళవారం తెలిపారు.

## రెండు కేసుల్లో కుమారుడికి బైడెన్ క్షమాభిక్ష



వాషింగ్టన్ : పలు కేసుల్లో చిక్కుకున్న తన కుమారుడు హంటర్ బైడెన్‌కు అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం క్షమాభిక్ష ప్రకటించారు. తాను అధ్యక్షుడిగా వున్నా న్యాయ వ్యవస్థ వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోనని ప్రకటించిన బైడెన్, కుమారుడిపై కేసులు విచారణ, శిక్ష విధింపు సమయాల్లో మౌనంగా వున్నారు. తాజాగా ఆయన తన హామీని ఉల్లంఘించారు. మరికొన్ని వారాల్లో పదవి నుండి వైదొలగనున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఒక తండ్రిగా, అధ్యక్షుడిగా తాను ఈ చర్య ఎందుకు తీసుకున్నానో ప్రజలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. న్యాయ వ్యవస్థలో తనకు విశ్వాసం వుందని, అయితే మురికి రాజకీయాలు ఆ ప్రక్రియను దెబ్బ తీశాయని, అందువల్ల న్యాయం జరగలేదని వ్యాఖ్యానించారు. తన రాజకీయ ప్రత్యర్థులు దురుద్దేశపూరితంగా ఈ అభియోగాలు మోపారని, తనను దెబ్బ తీయాలన్నది వారి లక్ష్యంగా వుందని పేర్కొన్నారు. అక్రమంగా ఆయుధాలు కలిగివుండడం, పన్నులను ఎగవేయడం వంటి కేసుల్లో జూనియర్ బైడెన్‌పై డెల్వార్, కాలిఫోర్నియాల్లో అభియోగాలు నమోదయ్యాయి.



## గినియా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఘర్షణలు

గినియా : దక్షిణ గినియాలోనే అతిపెద్ద నగరమైన నజెరెకొరెలో సాకర్ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఘర్షణలు, తొక్కిసలాటలో పిల్లలతో సహా డజన్ల సంఖ్యలో అభిమానులు మరణించారు. మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. ఆ సమయంలో చెలరేగిన ఘర్షణలను అదుపు చేసేందుకు భద్రతా బలగాలు ప్రయత్నించాయి. దాంతో చోటుచేసుకున్న తొక్కిసలాటలో భారీగా ప్రాణ నష్టం సంభవించిందని స్థానిక మీడియా, రాజకీయ పార్టీల కూటమి వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం (డిసెంబరు 2వ తేదీ) ఈ తొక్కిసలాట జరిగిందని గినియా ప్రధాని అమడవు ఒరి బా%ఎ% ఎక్స్‌లో తెలిపారు. ఎంతమంది మరణించారనే సంఖ్యను నిర్దిష్టంగా వెల్లడించలేదు. అధికారులు ఆ ప్రాంతంలో శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారని బా%ఎ% తెలిపారు. డజన్ల సంఖ్యలో మరణాలు సంభవించాయని, పదుల సంఖ్యలో గాయపడ్డారని రాజకీయ పార్టీల కూటమి నేషనల్ అలయన్స్ ఫర్ అల్టర్‌నేషన్ అండ్ డెమోక్రసీ ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక మీడియా కథనం ప్రకారం సాకర్ మ్యాచ్‌లో వివాదాస్పద పెనాల్టీ విషయం అభిమానులకు ఆగ్రహం తెప్పించింది. కొందరు రాళ్లు విసిరారు. దీంతో, భద్రతా బలగాలు బాష్పవాయు గోళాలను ప్రయోగించాయి. ఈ ఘటనలో పిల్లలుసహా చాలామంది చనిపోయారు. సమీపంలోని ఆస్పత్రిలో గాయపడిన వారు చికిత్స పొందుతున్నారని, వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా వుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అదానీ అవినీతిపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి

న్యూఢిల్లీ : అదాని సంస్థలపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ, ఢిల్లీ జేఎన్‌యూ రిటైర్డ్ ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "విద్యుత్ విధానాలు– అదానీ అవినీతి" అనే అంశంపై జరిగిన వెబినార్‌లో వారు ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు. కేద్రంలోని మోడీ సర్కార్‌ను అండతో కాంట్రాక్టులు సాధించేందుకు అదాని సంస్థలు అక్రమ మార్గాల్లో నిధులు సేకరించి, దేశంలోని బ్యూరోకాట్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లంచాలిస్తున్నారని ఆరోపించారు. అమెరికా గ్రాండ్ జ్యూరి విచారణతో ఈ స్కాం బయట పడిందని గుర్తు చేశారు. అమెరికాలోని సెక్యూరిటీ సంస్థకు తప్పుడు సమాచారం ఇచ్చి అక్రమంగా నిధులు సమీకరించడం, వాటిని కప్పిపుచ్చేందుకు సాక్ష్యాలను తారుమారు చేయడం, న్యాయవ్యవస్థకు ఆటంకం కల్గించడం లాంటి ఐదు రకాల నేరాలకు పాల్పడినట్టు కేసు నమోదైందని పేర్కొన్నారు. అదానీ అవినీతి, అక్రమాలపై అమెరికాలో విచారణ జరుగుతున్నా కేంద్రంలోని మోడీ సర్కార్ చర్యలు తీసుకోకపోగా వారికే మద్దతిస్తోందని ఆరోపించారు. దేశంలోని కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు సోలార్ విద్యుత్ విధానాన్ని మోడీ సర్కార్ తీసుకొచ్చిందని విమర్శించారు. గుజరాత్‌లోని అదాని సౌరవిద్యుత్ గ్రిడ్‌లో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను నేరుగా అమ్మితే కొనరనీ, 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'(ఎస్ఈసీఐ)ను కేంద్రం స్థాపించిందని ఆరోపించారు.

కార్పొరేట్ సంస్థలు ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్‌ను ఎస్ఈసీఐకి సరఫరా చేస్తే, అక్కడి నుంచి దేశంలోని రాష్ట్రాలు తమకు కావాల్సిన విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ ధరలతో పోల్చితే ఈ విద్యుత్ ఖరీదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రాలు ముందుకు రాలేదని అన్నారు. ఈ క్రమంలో అదానీ సంస్థలు బ్యూరోకాట్లు, సీఎంలకు తాయిలాలిచ్చి 25 ఏండ్ల దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకున్నాయని ఆరోపించారు. వీటికోసం నిధులు సమీకరించే సందర్భంలోనే అమెరికాలో అదానీ సంస్థ దొరికిపోయి గ్రాండ్ జ్యూరీ విచారణ ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఇన్ని జరుగుతున్నా దేశంలోని సెబీ, సీబీఐ లాంటి సంస్థలు మౌనంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు. అదానీ అవినీతి బాగోతం బయటకు రావాలంటే జ్యూడిషియల్ విచారణతో పాటు ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన వెబినార్‌లో కొండూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 'మహా' ప్రతిష్టంభన

ముంబయి : మరాఠా పీఠంపై కొనసాగుతున్న ప్రతిష్టంభన సోమవారం పదో రోజుకు చేరింది. బుధవారం జరిగే పార్టీ శాసనసభాపక్ష సమావేశానికి పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజరు రూపానీని బిజెపి అధిష్టానం ముంబయి పంపుతోంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే తన షెడ్యూల్ సమావేశాలను రద్దు చేసుకున్నారు. మరో కీలక నేత, ఎన్‌సిపి అధినేత అజిత్ పవార్ మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై, మంత్రుల శాఖలపై బిజెపి నాయకత్వంతో చర్చలు జరిపేందుకు ఢిల్లీ వెళ్లారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న బిజెపి సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి షిండేకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి పదవికి ఫడ్నవీస్ పేరు ఖరారైందని బిజెపి సీనియర్ నేత ఒకరు పిటిఐ వార్తాసంస్థకు తెలిపారు. ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో ఈ నెల ఐదవ తేదీన ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవన్‌కులే ప్రకటించారు. ఏక్‌నాథ్ షిండే గొంతు ఇన్‌ఫెక్షన్, జ్వరంతో బాధపడుతుండడంతో సోమవారం జరగాల్సిన మహాయుతి నేతల భేటీ వాయిదా పడింది. ఆయన ఇంకా సతారాలోని తన స్వగ్రామంలోనే ఉన్నారు. మహాయుతి నేతలు మంగళవారం సమావేశమై మంత్రుల శాఖల కేటాయింపుపై ఓ నిర్ణయానికి వస్తారని సమాచారం.

ఉప ముఖ్యమంత్రి పదవి కావాలని డిమాండ్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలను షిండే కుమారుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే తోసిపుచ్చారు. ఈ వార్తలు నిరాధారమని అంటూ మంత్రి పదవికి తాను పోటీలో లేనని స్పష్టం చేశారు.

## ఏడు కొత్త కేసుల్లో ఇమ్రాన్ ఖాన్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ ఇటీవల నిర్వహించిన ఆందోళనలు, నిరసనలకు సంబంధించి నమోదైన ఏడు కొత్త కేసుల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తీవ్రవాద నిరోధక కోర్టు 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. మరో కేసులో ఆరు రోజులపాటు విధించిన పోలీసు రిమాండ్‌ను పూర్తి చేసిన అనంతరం ఖాన్‌ను అడియాలా జైలుకు తీసుకువచ్చి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి అంజాద్ అలీ షా, న్యూ టౌన్ పోలీసు స్టేషన్ కేసుతోపాటు మరో ఆరు కేసుల్లో ఖాన్ జ్యుడీషియల్ రిమాండ్‌ను ఆమోదించారు. గతేడాది పాకిస్తాన్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి ఖాన్‌ను అరెస్టు చేశారు. మిగిలిన ఆరు కేసుల్లో ఖాన్ భౌతిక రిమాండ్ కోసం పోలీసులు అభ్యర్థించినా న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ కేసులన్నీ సెప్టెంబరు 28, అక్టోబరు 5 మధ్యే నమోదయ్యాయి. గత నెల్లో రెండవ తోషఖానా కేసులో ఆయనకు బెయిల్ లభించిన తర్వాత న్యూ టౌన్ పోలీసు స్టేషన్ కేసులో రావల్పిండి పోలీసులు ఖాన్‌ను అరెస్టు చేశారు. అవిశ్వాస తీర్మానంతో 2022లో ఖాన్ ప్రభుత్వం పడిపోయినప్పటి నుండి ఆయనపై డజన్ల కొద్దీ కేసులు నమోదవుతునే వున్నాయి.

# చక్కని ఆరోగ్యం

## షుగర్ పేషెంట్స్ జామ తింటే ఏమౌతుంది?



అలాంటి జామపండులో రెండు రకాలు ఉన్నాయి. తెలుపు, గులాబీ రెండు రకాలు ఉంటాయి. అయితే, డయాబెటిక్ బాధితులు పింక్ జామకాయ తింటే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం. సంపూర్ణ ఆరోగ్యానికి పండ్లు మంచి పోషకాహారం అని మనందరికీ తెలుసు. పండ్లలో ముఖ్యంగా జామకాయ గురించి చెప్పుకోవాలి. జామకాయను పేదవాడి యాపిల్ అని కూడా పిలుస్తారు. జామకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే దీన్ని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. జామకాయ పోషకాల పవర్ హౌస్. అలాంటి జామపండులో రెండు రకాలు ఉన్నాయి. తెలుపు, గులాబీ రెండు రకాలు ఉంటాయి. అయితే, డయాబెటిక్ బాధితులు పింక్ జామకాయ తింటే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం.. పింక్ జామలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇందులో చక్కెర, కార్బస్ , విటమిన్ సి తక్కువగా ఉంటాయి. దీనికి గింజలు కూడా తక్కువ. తెల్లజామలో చక్కెర, స్టార్చ్, విటమిన్ సి, విత్తనాలు ఎక్కువగా ఉంటాయి. తెల్ల జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పింక్ జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఇంకా ఎక్కువగా ఉంటాయి. గులాబి జాయకాయలో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పింక్ జామకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. విటమిన్ సి వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మంచిది. పింక్ జామకాయల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. పింక్ జామకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం, ఇవి క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, మలబద్ధకం తగ్గుతుంది.

## చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగితే!



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఉండే ఎలక్ట్రోలైట్స్, హైడ్రేషన్ గుణాలు శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే కొబ్బరి నీళ్లు చలికాలంలో తాగితే ఆరోగ్య సమస్యలు కలగుతాయని కొందరు భావిస్తుంటారు. ఇందులో ఏమాత్రం నిజం లేదని పలువురు నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో కొబ్బరినీళ్లు తాగితే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం.. చలికాలంలో చాలామంది నీటిని తక్కువగా తాగుతారు. దాంతో డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కానీ కొబ్బరి నీరు చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చలికాలంలో వచ్చే చర్మ పగుళ్ళు, జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. కొబ్బరి నీళ్లతో పలు ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపు నొప్పులు, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో వచ్చే రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు కూడా కొబ్బరి నీరు తాగడం ద్వారా అదుపులో ఉంటాయి.

కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి, శరీరాన్ని శుద్ధి చేస్తాయి. చాలా మంది చలికాలంలో చర్మం పొడిబారడం, కష్టపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటారు. కానీ కొబ్బరి నీరు చర్మాన్ని పుష్కలంగా హైడ్రేట్ చేసి, ఈ సమస్య నుండి బయటపడేందుకు సాయపడుతుంది. చలికాలంలో కొబ్బరి నీరు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. పౌష్టికాహార నిపుణులు కూడా చలికాలంలో కొబ్బరి నీరు తాగడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. చలికాలంలో వచ్చే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కొబ్బరి నీరు ఉపయోగడుతుంది. ముఖ్యంగా ఎసిడిటీతో వచ్చే పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి వటి సమస్యలన్నీ దూరమవుతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం కంటెంట్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

## అటిక మామిడి తీగ గురించి తెల్సా!

ప్రకృతి సిద్ధంగా మన పరిసరాల్లో సమృద్ధిగా పెరిగి, లభించే ఔషధ గుణాలు కలిగిన మొక్కలను, వనమూలికలను ఉపయోగించి ప్రమాదకరమైన మొండి వ్యాధులను సైతం మన పూర్వికులు తరిమి కొట్టేవారు. ఇప్పుడు అలంటి ఓ మొక్క గురించి మీకు తెలియజేయబోతున్నాం. మన చుట్టుపక్కల పరిసరాల్లోని పెరిగే మొక్కల్లో ఎన్నో ఔషద గుణాలు దాగి ఉన్నాయి. తరాలు మారిపోవడంతో.. మనకే వాటి గురించి తెలియక పిచ్చి మొక్కలు అనుకుంటూ పీకి పారేస్తున్నాం. కొన్ని మొక్కలు అయితే లక్షల రూపాయలు ఖర్చుచేసినా నయంకాని వ్యాధులను తరిమికొట్టేస్తాయి. మన పూర్వీకులు.. ఆయుర్వేద పద్ధతుల ఫాలో అయ్యి.. రూపాయి ఖర్చు లేకుండా ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందేవారు. అందుకే అప్పట్లో పెరట్లో ఎన్నో ఔసధ గుణాలను ఉన్న మొక్కల్ని పెంచేవారు. అందులో ఒకటి అటిక మామిడి తీగ. పల్లెల్లో విరివిగా కనిపిస్తుంది.. దీనిని అంటుడు కాయ మొక్క అని కూడా కొన్ని ప్రాంతాల్లో పిలుస్తారు. కిడ్నీ సమస్యలన్నిటికీ ఇది మంచి సొల్యూషన్ అంటుంటారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడినా, ఇతరత్రా వ్యాధులు వచ్చినా, వచ్చే అవకాశాలున్నా దీన్ని వాడితే.. మీ కిడ్నీల సమస్యలన్నీ మటుమాయం అయిపోతాయట. కిడ్నీలు డయాలసిస్ వరకు వచ్చిన వారి ప్రాణాలను సైతం అటిక మామిడి కాపాడిందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అటిక మామిడి తీగను తెంచుకుని ఆకులు, పువ్వులు, రెమ్మలు, వేర్లతో సహా సన్నని ముక్కలుగా చేసుకోవాలి. 200 మి.లీ. నీటిని ఓ గిన్నెలో తీసుకుని సన్నని సెగపై 5-10 నిమిషాలు మరిగించాలి. మరిగే క్రమంలోనే అందులో ఆ ముక్కలను వేయలి.



తర్వాత ఆకుల్లోని సారం దిగి రసంగా మారిన తర్వాత వడకట్టి రసం వరకు ఓ గ్లాసులోకి తీసుకోవాలి. రోజూ ఉదయం 50మి.లీ. నీటిని తాగితే సరిపోతుంది. అటిక మామిడి తీగ ఊళ్లలో, చేలల్లో ఎక్కడపడితే అక్కడ పెరుగుతుంది. కిడ్నీ వ్యాధులకు సంబంధించిన ఇంగ్లిష్ మందుల్లో దీనిని ఎక్కువగా వాడతారని తెలిసింది. దీనిని మిగిలిన ఆకు కూరల్లాగానే వండుకుని తినవచ్చుట. కళ్ల నుంచి కాళ్ల వరకు, శిరస్సు నుంచి పాదాల వరకు అన్ని అవయవాలకు చక్కటి పోషకాలు ఇస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. ఇది తాగడం వల్ల వారానికి 3సార్లు చేసే డయాలసిస్ క్రమంగా ఒక్కసారికి వచ్చి తర్వాత అవసరమే ఉండదన్నది ఆయుర్వేద నిపుణులు చెబుతున్న మాట

## వేడి నీళ్లతో స్నానం చేస్తున్నారా..?




చలికాలంలో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు.. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ఇలా చేస్తుంటారు.. అయితే.. వేడి నీటితో స్నానం చేయడం వల్ల ఉల్లాసంగా అనిపిస్తుంది.. శారీరకంగా ఓదార్పునిస్తుంది. ఈ క్రమంలో మీరు, బీపీ లేదా హార్ట్ పేషెంట్ అయితే కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి.. లేకపోతే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చలి విజృంభిస్తోంది.. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, శీతాకాలంలో స్నానం చేయడానికి వేడి నీటిని ఉపయోగించడం చాలా సౌకర్యవంతమైన ఎంపిక.. ఈ అలవాటు శారీరక సౌఖ్యాన్ని అందించడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అయితే, వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల ప్రయోజనాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా హృద్రోగులకు స్నానం చేసే నీటి ఉష్ణోగ్రత సరిగ్గా ఉండటం చాలా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో, చలికాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఏ రకమైన నీటితో స్నానం చేయడం ఆరోగ్యానికి ప్రయోజనకరం.. ఎలాంటి తప్పులు చేయకూడదు.. అనే విషయాలను తెలుసుకోవడం చాలామంచిది. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు వేడినీటితో స్నానం చేయడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరిగే అవకాశం ఉందంటున్నారు వైద్య నిపుణులు.. ఇలాంటి పరిస్థితుల్లో వేడి నీటితో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, దుష్ప్రభావాలు ఏంటో తెలుసుకోండి.. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. వేడి నీటితో స్నానం చేయడం వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఇది శారీరక ఉపశమనాన్ని అందిస్తుంది.

ఇది కాకుండా, ఇది శరీర రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. దీని కారణంగా ఆక్సిజన్, పోషకాలు అన్ని శరీర భాగాలకు సరిగ్గా చేరుతాయి. వేడి నీరు చర్మ రంధ్రాలను తెరుస్తుంది.. మురికిని బయటకు తీస్తుంది.. తద్వారా చర్మాన్ని శుభ్రపరుస్తుంది. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం మొత్తం ఉపశమనం పొందుతుంది.. ఇది దృఢత్వం, నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. వేడి నీరు చర్మం సహజ తేమను తొలగిస్తుంది. దీని వలన చర్మం పొడిబారుతుంది. చికాకు, దురద లేదా పగుళ్ల ఏర్పడవచ్చు. వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి, బీపీ పెరుగుతుంది. ముఖ్యంగా ఇప్పటికే బిపి లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ప్రాణాంతకం.. కొందరికి బాగా వేడి నీళ్లతో స్నానం చేసిన తర్వాత తల తిరగడం కూడా అనిపించవచ్చు.. ఎందుకంటే శరీరం బలహీనంగా, అలసటగా అనిపిస్తుంది. తలనొప్పి, డీహైడ్రేషన్, వికారం, మూర్ఛపోవడం లాంటి సమస్యలను కూడా ఎదుర్కొవాల్సి ఉంటుంది. శీతాకాలంలో స్నానం చేయడానికి నీటి ఉష్ణోగ్రత చాలా చల్లగా లేదా చాలా వేడిగా ఉండకూడదు. గోరువెచ్చని నీరు ఉత్తమ ఎంపిక.. ఇది సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా చర్మం, బిపిపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. మీరు వేడి నీటితో స్నానం చేస్తుంటే, స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్‌ను సరిగ్గా అప్లై చేయడం కూడా ముఖ్యం.. తద్వారా చర్మం తేమగా ఉంటుంది.

## చలికాలంలో రాత్రిపూట చెమట పట్టుతుందా..?

చలికాలపు రాత్రులలో, అందరూ మెత్తని బొంత వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంటారు.. కానీ.. కొంతమంది చెమటతో తడిసి ముద్దవుతుంటారు.. వారికి నిద్ర కూడా సరిగా ఉండదు.. వేసవిలో అయితే సాధారణం కానీ.. చలికాలంలో ఇలా పదే పదే జరుగుతుంటే తేలిగ్గా తీసుకోవడం సరికాదంటున్నారు వైద్య నిపుణులు. చలికాలం ప్రారంభమైంది.. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.. దీంతో అందరూ తీవ్రమైన చలికి వణికిపోతున్నారు.. వాస్తవానికి, చలికాలపు రాత్రులలో అందరూ మెత్తని బొంత, రగ్గులు కప్పుకుని వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంటారు.. అయితే.. కొందరు చెమటతో తడిసి మేల్కొంటారు. ఎంత చల్లగా ఉన్నా రాత్రిపూట చెమట ఎక్కువగా పడుతుంది.. ఇలా పదే పదే జరుగుతుంటే తేలిగ్గా తీసుకోవడం సరికాదంటున్నారు వైద్య నిపుణులు.. చల్లని వాతావరణంలో రాత్రిపూట చెమటలు పట్టడం అనేది కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలిలో కూడా రాత్రి చెమటలు పట్టడం వెనుక అనేక కారణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అత్యంత సాధారణ



కారణాలు హార్మోన్ల అసమతుల్యత, ఇన్ఫెక్షన్ లేదా చాలా వెచ్చని బట్టలు ధరించడం.. కానీ ఈ సమస్య నిరంతరం కొనసాగితే, ఇది కొన్ని తీవ్రమైన వ్యాధుల లక్షణం కావచ్చు. అవేంటో తెలుసుకోండి. (క్షయవ్యాధి): ప్రారంభ లక్షణాలు రాత్రిపూట చెమటలు పట్టడం. ఈ ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. సమయానికి చికిత్స చేయకపోతే ప్రమాదకరంగా మారుతుంది. హాడ్జికిన్స్ లింఫోమా క్యాన్సర్: అనేది శోషరస కణుపులను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్. దీని లక్షణాలు రాత్రి చెమటలు, బరువు తగ్గడం, జ్వరం లాంటివి కనిపిస్తాయి. హైపర్ థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంధి అతిగా పనిచేసినప్పుడు కూడా రాత్రిపూట చెమటలు పట్టవచ్చు. ఈ పరిస్థితి హృదయ స్పందన రేటును పెంచుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సమస్యలను కలిగిస్తుంది. మెనోపాజ్ లేదా హార్మోన్ల మార్పులు: మహిళల్లో రుతువిరతి సమయంలో హార్మోన్ల మార్పులు చలిలో కూడా చెమటలు పట్టేలా చేస్తాయి. గుండె సంబంధిత సమస్యలు: రాత్రిపూట చెమటలు పట్టడం గుండెపోటు వంటి గుండె సమస్యలకు సంకేతం.. ఇలా తరచూ కొనసాగుతుంటే.. దీనిని నిర్లక్ష్యం చేయకూడదు.

## శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి ఆల్కహాల్ సేవిస్తున్నారా?

శీతాకాలంలో చలి నుంచి తప్పించుకోవడానికి చాలా మంది ఆల్కహాల్ సేవిస్తుంటారు. ఇది తాగితే క్షణాల్లోనే శరీరం వెచ్చగా మారి హాయిగా ఉంటుంది. అయితే ఈ అలవాటు మునుముందు ఎలాంటి ప్రమాదాలు తెచ్చిపెడితుందో ఇక్కడ తెలుసుకోండి.. చలికాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. అంతేకాకుండా ఫ్లూతో సహా అనేక వ్యాధులు విజృంభిస్తున్నాయి. సీజనల్‌గా వచ్చే ఫ్లూతోపాటు అనేక వ్యాధులు ప్రబలుతుండడంతో ఆసుపత్రుల్లో రోగుల తాకిడి కూడా పెరుగుతోంది. కాబట్టి ఈ కాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలి వాతావరణం అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కానీ కొందరు ఈ కాలంలో జలుబు, దగ్గు వంటి వాటి నుంచి రక్షించుకోవడానికి ఆల్కహాల్ తీసుకోవడం మొదలుపెడతారు. ఇది ఎంత ప్రమాదకరమో తెలిస్తే జన్మలో



ముట్టుకోరని అంటున్నారు వైద్యులు. నిజానికి, ఈ కాలంలో మద్యం తాగడం వల్ల జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ శీతాకాలంలో మద్యం సేవించడం వల్ల వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీకావు. సాధారణంగా సాయంత్రం వేళల్లో చలి మొదలవుతుంది. చలి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మందికి మద్యం సేవించే అలవాటు ఉంటుంది. అందులోనూ చలి నుంచి తప్పించుకోవడానికి మరికాస్త ఎక్కువగా తాగుతారు. ఈ అలవాటు అనేక సమస్యలను ఆహ్వానిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. తీవ్రమైన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం నీలంగా మారడం, పెదవుల నుండి రక్తం, కఫం సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్ సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు వెచ్చగా ఉండటానికి మద్యం తాగడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కాలంలో మద్యం సేవించడం వల్ల మొదట వెచ్చని అనుభూతిని కలిగిస్తుంది. కానీ క్రమంలో ఆల్కహాల్ మీ హృదయ స్పందన రేటు పెంచుతుంది. ఇది అరిథ్మియా ప్రమాదాన్ని పెంచుతుంది. విపరీతమైన చలిలో మద్యం సేవించడానికి బదులు మందపాటి బట్టలు ధరించడం, పోషకాహారం తీసుకోవడం, వీలైనంత వరకు వెచ్చని పానీయాలు తాగడం అలవాటు చేసుకోవాలి.



# సినిమా




## గ్రాండ్‌గా ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం వేడుకలు

2024 ఫిల్మ్‌ఫేర్ ఓటీటీ అవార్డుల వేడుక ఆదివారం రాత్రి ముంబయిలో వైభవంగా జరిగింది. అయితే ఈ వేడుకలలో సాయిదుర్గ తేజ్, స్వాతి రెడ్డి కాంబోలో వచ్చిన "సత్య" షార్ట్ ఫిలిం పీపుల్స్ ఛాయిస్ అవార్డును గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫిల్మ్ ఇండిస్టీకి చెందిన సినీ ప్రముఖులు హాజరయ్యారు. వివిధ కారణాల వలన నేరుగా ఓటీటీలో విడుదలైన సినిమాలు, వెబ్ సిరీస్‌లలో అద్భుత నటన ప్రదర్శించిన నటీనటులు, టెక్నిషియన్స్ కు ఈ అవార్డులను ప్రకటించారు. సినిమా విభాగంలో ఉత్తమ నటిగా బాలీవుడ్ భామ కరీనా కపూర్, ఉత్తమ నటుడిగా దిల్జిత్ దొసాంజ్ అవార్డు గెలుచుకోగా, ఉత్తమ సిరీస్ గా రైల్వేమెన్ అవార్డు గెలుచుకుంది. ఈ వేడుకలోనే టాలీవుడ్ నటుడు సాయిదుర్గా తేజ్, స్వాతి నటించిన షార్ట్ ఫిల్మ్ 'సత్య' అవార్డు గెలుచుకుంది. హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో అవార్డు గెల్చుకుంది. ఈ అవార్డు గెల్చుకున్న హ్యాపీ మూవ్ మెంట్ ను టీమ్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ' సత్య ప్రజల కోసం రూపొందించబడిన ఒక అందమైన కథ, ఫిలింఫేర్ పీపుల్స్ ఛాయిస్ బెస్ట్ షార్ట్ ఫిల్మ్ 2024 అవార్డుతో ప్రజలతో రివార్డ్ చేయబడింది. నలుగురు స్నేహితులు కలిసి మొదలు పెట్టిన ఈ ప్రయాణం జీవితాంతం నిలిచిపోయే జ్ఞాపకాలను అందించింది, అందరికి ధన్యవాదాలు' అని సాయి ట్వీట్ చేశారు. "సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్ గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది.

## విరహ వేదనలో సారంగపాణి



మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన సినిమా 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. ఈనెల 20న థియేటర్లలోకి వస్తుందీ సినిమా. టైటిల్ సాంగ్ 'సారంగో సారంగో' కొన్ని రోజుల క్రితం విడుదలైంది. రెండో పాట 'సంచారి సంచారి'ని సోమవారం విడుదల చేశారు. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, 'ఎటువంటి కథలోనైనా భావోద్వేగం లేకపోతే ఆ కథకు పరిపూర్ణత ఉండదు, 'సారంగపాణి జాతకం' లాంటి పూర్తి నిడివి హాస్యరస చిత్రంలో కూడా! ముఖ్యంగా ఈ సినిమాలో ప్రధానమైన అంశం ప్రేమ. తాను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయికి, తన నమ్మకానికి మధ్య నలిగిపోయిన వ్యక్తి కథే ఈ సినిమా. 'సంచారి' అనే పాట తన నమ్మకం వల్ల తాను ప్రాణంగా ప్రేమించే అమ్మాయిని కోల్పోయే సందర్భంలో వస్తుంది. కొంత విరహ వేదన, కొంత ఆ అమ్మాయిని కోల్పోతాననే తపన – వేదన మేళవించిన గీతమిది. ద్వితీయార్థంలో కీలకమైన సందర్భంలో వచ్చిన తర్వాత కథ గమనాన్ని మారుస్తుంది. అమ్మాయిని పొందాలనే అతని కోరికను బలంగా మార్చి, ఆఖరి ఆటంకాన్ని ఎదుర్కోవడానికి ప్రేరేపిస్తుంది. ఈ పాటకు కథలో మంచి ప్రాముఖ్యం ఉంటుంది. నాకు చాలా చాలా ఇష్టమైన పాటల్లో ఇదొకటి. సంజీత్ హెగ్డే అద్భుతంగా పాడిన పాట. రామజోగయ్య శాస్త్రి ఎంత బాగా రాస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సంగీత దర్శకుడు వివేక్ సాగర్ శైలి గుర్తొచ్చే పాట ఇది. ప్రియదర్శి, రూప నటన కూడా బావుంటుంది. నాకు ఇష్టమైన పాట ప్రేక్షకులకు కూడా దగ్గర అవుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు.

## గిరిజన వేషధారణలో విష్ణు మంచు పిల్లలు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' చిత్రం నుంచి వస్తున్న ప్రతీ అప్డేట్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేస్తూనే ఉన్నాయి. భారీ క్రేజీ పాన్- ఇండియా ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25, 2025న విడుదల కానుంది.

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. విష్ణు మంచు పిల్లలు అరియానా మంచు, వివియానా మంచు ఫస్ట్ లుక్‌లను విడుదల చేశారు. అంతే కాకుండా సోమవారం విష్ణు మంచు కవల కుమార్తెల పుట్టినరోజులు కావడం కూడా విశేషం. ఈ పోస్టర్‌లో పిల్లలిద్దరూ గిరిజన వేషధారణలో చాలా డిఫరెంట్‌గా కనిపిస్తున్నారు. శ్రీ కాళహస్తి పురాణ కథ ప్రాముఖ్యతను చాటి చెప్పే పాటలో కనిపించనున్నారు. 'పాట పాడినా, నృత్యం చేసినా, ఇది శివుని కోసం' అని ఈ పోస్టర్‌లో చూపించారు. ఈ మేరకు విష్ణు మంచు పోస్ట్ చేస్తూ.. 'పుట్టినరోజు సందర్భంగా నా కుమార్తెల ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ క్షణంలో నా హృదయం గర్వంతో ఉప్పొంగుతోంది. నా చిన్ని తల్లులు తెరపై సృష్టించే మ్యాజిక్‌ను చూసేందుకు నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాను"అని అన్నారు.



## మహేష్ డబ్బింగ్ ప్రధాన ఆకర్షణ

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఈనెల 20న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం 2019లో 'లైవ్-యాక్షన్ ది లయన్ కింగ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించ బోతోంది. 'ముఫాసా'కి హీరో మహేష్ బాబు వాయిస్ అందించారు. మహేష్ బాబు వాయిస్ ఓవర్‌లో రిలీజైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇస్తూ మహేష్ బాబు అద్భుతమైన పోస్టర్‌ను నమ్రతా శిరోద్కర్ గ్రాండ్ మీడియా ఈవెంట్‌లో లాంచ్ చేశారు. టాకా పాత్రకు హీరో సత్యదేవ్, టిమోన్ పాత్రకు అలీ, పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి.శర్మ వాయిస్ అందించారు. నమ్రతా శిరోద్కర్ మాట్లాడుతూ, 'డిస్నీ టీమ్ థ్యాంక్స్. చాలా శ్రద్ధతో ఈ ప్రాజెక్ట్ చేశారు. ఇలాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని డబ్ చేయడం ఒక ఛాలెంజ్. ఇది పక్కా ఫ్యామిలీ ఫిల్మ్. ఎమోషనల్ రైడ్. మహేష్ బాబు చాలా ఎంజారు చేస్తూ డబ్బింగ్ చెప్పారు. సినిమా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'మన వాయిస్ డిస్నీ లైబ్రరీలో ఉండటం అనేది గ్రేట్ ఎచీవ్‌మెంట్. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సరిలేరు నికెవ్వరు వంటి మహేష్‌బాబు చిత్రాల్లో నటించడం, ఇప్పుడు ఆయనతో కలిసి టాకా అనే క్యారెక్టర్‌కి వాయిస్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది' అని హీరో సత్యదేవ్ చెప్పారు.

## నటనకు విరామం



12th ఫెయిల్' చిత్రంతో దేశంవ్యాప్తంగా గుర్తింపు పొందారు బాలీవుడ్ నటుడు విక్రాంత్ మాస్సే. తాజాగా ఆయన ఓ ప్రకటన చేశారు. తాను కొంత కాలం పాటు కొత్త సినిమాలు చేయలేనంటూ విరామం ప్రకటించారు. దీనిపై ఇన్‌స్టా వేదికగా ఓ నోట్ విడుదల చేశారు. 'కొన్ని సంవత్సరాలుగా అందరి నుంచి అసాధారణమైన ప్రేమను, అభిమానాన్ని పొందుతున్నాను. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. కుటుంబ సభ్యులకు నా పూర్తి సమయాన్ని కేటాయించాల్సిన టైమ్ వచ్చింది. అందుకే సినిమాలను ఇక అంగీకరించడం లేదు. మళ్లీ సరైన సమయం వచ్చేంతవరకు.. 2025లో విడుదల కానున్న సినిమానే నా చివరి సినిమా. ఇటీవల నేను నటించిన చిత్రాలపై మీరు చూపిన ఆదరాభిమానాలు మర్చిపోలేను. అందరికీ కృతజ్ఞతలు' అని నోట్‌లో పేర్కొన్నారు. విక్రాంత్ మాస్సే సీరియల్స్‌తో కెరీర్ మొదలుపెట్టారు. 'బాలికా వధూ' (చిన్నారి పెళ్లికూతురు)తో అందరికీ అభిమాన నటుడిగా మారారు. 2017లో 'ఎ డెత్ ఇన్ ది గంజ్'తో వెండితెరపై హీరోగా కనిపించి అలరించారు. ఇటీవల జరిగిన 'ఇఫీ' వేడుకల్లోనూ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.

# విరేచనాలు తగ్గేందుకు చిట్కాలు ఇవే...



మలంలో ఎక్కువ నీటి కంటెంట్ ఉన్నప్పుడు, అది పెద్ద ప్రేగు ద్వారా శోషించబడనప్పుడు ఇలా నీళ్ల విరేచనాలు అవుతుంటాయి. కొన్ని ఆహార పదార్థాలకు అలెర్జీలు, ప్రేగు సంబంధిత వ్యాధులు, ఆల్కహాల్ వినియోగం, మందులు, హైపర్ థైరాయిడిజం, మధుమేహం, కొన్ని ఇన్ఫెక్షన్స్, పోషకాలను సరిగ్గా గ్రహించకపోవడం వల్ల కూడా విరేచనాలు అవుతుంటాయి. శరీరం నుండి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది.

ఇది శరీరం నుండి పోషకాలు, నీటిని కోల్పోయేలా చేస్తుంది. అలసిపోయేలా చేస్తుంది. సాధారణంగా లూజ్ మోషన్ రెండుమూడు రోజుల వరకు ఉంటుంది. ఇవి తగ్గేందుకు గృహ చిట్కాలు పాటించినా కంట్రోల్ చేయవచ్చు. అల్లం అనేక వ్యాధులకు చికిత్స చేయడానికి ఉపయోగించే ఒక అద్భుత మసాలా. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. లూజ్ మోషన్ చికిత్సకు సమర్థవంతమైన ఇంటి నివారణ. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అల్లం లూజ్ మోషన్ తగ్గడం కోసం ఒక అద్భుతమైన ఇంటి చిట్కా. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. అల్లం రసం తాగడం వల్ల లూజ్ మోషన్ తక్షణమే ఆగిపోవడమే కాకుండా కడుపు నొప్పి తగ్గుతుంది. వేడి జ్యూస్ తాగడం కొంచెం కష్టం కాబట్టి నెమ్మదిగా తగ్గించండి. నిమ్మకాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. లూజ్ మోషన్‌ను ఆపడానికి ఇది మంచి హోం రెమెడీ. కొత్తిమీర అజీర్ణానికి సంబంధించిన వ్యాధులను నయం చేయడానికి మేలు చేస్తుంది. కొత్తిమీర ఆకులలో ఉండే రసాలు కడుపుని శాంతపరుస్తాయి. కాలేయం సరైన పనితీరుకు సహాయపడతాయి.

# కిడ్నీలు ఫెయిల్ అవుతున్న వారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి..!



మన శరీరంలోని ముఖ్యమైన భాగాల్లో కిడ్నీలు ఒకటి. ఇవి వెన్నెముక కింది వైపు ఉంటాయి. కిడ్నీలు మన శరీరంలో రక్తాన్ని వడబోస్తాయి. అందులో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీంతో మన శరీరంలో ఉండే వ్యర్థాలు మూత్రం రూపంలో ఎప్పటికప్పుడు బయటకు వెళ్తుంటాయి. దీని వల్ల మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అయితే కిడ్నీలు ఫెయిల్ అయితే ఈ ప్రక్రియ సరిగ్గా జరగదు. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోయి ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. కిడ్నీల చెడిపోయేందుకు అనేక కారణాలు ఉంటాయి. పలు దీర్ఘకాలిక తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారిలో, కాలుష్యానికి గురి కావడం వల్ల, కొన్ని రకాల మెడిసిన్లను వాడడం వల్ల, డీహైడ్రేషన్ సమస్య తీవ్రంగా ఉండడం వల్ల, కిడ్నీలకు రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల కూడా కిడ్నీలు చెడిపోతుంటాయి. అయితే కిడ్నీలు ఫెయిల్ అవుతున్న క్రమంలో మన శరీరం కొన్ని లక్షణాలను, సంకేతాలను చూపిస్తుంటుంది. అవేమిట ంటే..కిడ్నీలు ఫెయిల్ అయినవారికి మూత్రం తక్కువగా వస్తుంటుంది. సడెన్‌గా మూత్రం పరిమాణం తక్కువగా వస్తుందంటే వెంటనే అలర్ట్ అవ్వాలి. కిడ్నీలు చెడిపోతున్నాయని అర్థం చేసుకోవాలి. దీంతో వెంటనే డాక్టర్ ను కలిసి చికిత్స తీసుకుంటే కిడ్నీలు ఇంకా చెడిపోకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతోపాటు ప్రాణాపాయం ముప్పు కూడా తప్పుతుంది. కాళ్లు, మడమలు, పాదాల్లో నీరు చేరి వాపులకు గురవుతుంటాయి. ఎప్పుడైనా ఎక్కువ సేపు కూర్చుంటే ఇలా జరగడం సహజమే. కానీ ఇలా తరచూ జరుగుతుందంటే కిడ్నీలు చెడిపోతున్నాయని అర్థం చేసుకోవాలి. వెంటనే అప్రమత్తం కావల్సి ఉంటుంది. కిడ్నీలు ఫెయిల్ అయినవారిలో శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బందులు వస్తుంటాయి. శ్వాస సరిగ్గా ఆడదు. ఇలాంటి లక్షణం కనిపిస్తున్నా దాన్ని కిడ్నీ ఫెయిల్‌గా అనుమానించాలి.

కిడ్నీలు చెడిపోయిన వారికి తీవ్రమైన మత్తుగా, మగతగా అనిపిస్తుంది. తీవ్రమైన అలసట ఉంటుంది. కిడ్నీలు ఫెయిల్ అయితే వికారం సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. కొందరిలో వాంతులు కూడా అవుతుంటాయి. కిడ్నీలు ఫెయిల్ అయినవారిలో ఒత్తిడి, ఆందోళన, కంగారు ఎక్కువగా ఉంటాయి. చిన్న విషయాలకే ఆందోళన చెందుతుంటారు. కిడ్నీలు ఫెయిల్ అయితే ఛాతిలోనూ నొప్పిగా అనిపిస్తుంటుంది. కొందరికి ఫిట్స్ రావచ్చు. మరీ బాగా కిడ్నీలు చెడిపోతే కొందరు కోమాలోకి వెళ్తారు. కిడ్నీలు ఫెయిల్ అయినవారిలో మూత్రం రంగులోనూ మార్పులు కనిపిస్తాయి. మూత్రం పింక్ లేదా ఎరుపు రంగులో వస్తున్నా, మూత్రంలో నురుగు వస్తున్నా.. కిడ్నీలు చెడిపోయాయని అర్థం చేసుకోవాలి.

# మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఈ సమయానికే నిద్రించాలి..!



ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య పెరిగిపోతోంది. ప్రస్తుతమున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాల వల్ల మనిషి అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పుడున్న రోజుల్లో హార్ట్ స్ట్రోక్, గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. అయితే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించడానికి, నిద్రకు సంబంధం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు నిర్వహించిన పలు పరిశోధనలలో పలు విషయాలు వెల్లడయ్యాయి. మన నిద్ర గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందంటున్నారు. సరైన నిద్రలేని కారణంగా స్ట్రోక్ వచ్చే అవకాశాలున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇటీవల జరిపిన పరిశోధనలలో పలు విషయాలు వెలుగు చూశాయి. ఈ పరిశోధన నివేదిక యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైంది. ఇంగ్లండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెటర్ పరిశోధకులు నిర్వహించిన పరిశోధనలలో నిద్రకు, గుండె ఆరోగ్యానికి ఉన్న సంబంధాన్ని తెలియజేశారు. వీరి పరిశోధనల ప్రకారం.. అర్ధరాత్రి లేదా, చాలా ఆలస్యంగా నిద్రపోతే గుండె ఆరోగ్యాన్ని దెబ్బతిస్తుందని గుర్తించారు. త్వరగా సమయానుకూలంగా నిద్రించడం వల్ల గుండెకు ఎంతో మేలని, గుండెకు సంబంధించిన ప్రమాదాలను తగ్గించుకోవచ్చంటున్నారు. సరైన నిద్రపోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనిని సిర్కాడియన్ రిథమ్ అంటారు. రోజు ఆలస్యంగా నిద్రపోవడం వల్ల సిర్కాడియన్ రిథమ్ దిగజారుతుంది. దీనిని మరింతగా మెరుగుపర్చాలంటే రాత్రి 10-11 గంటల మధ్య నిద్రపోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆలస్యంగా నిద్రపోయే మహిళలు ఈ సమయాలను పాటించడం చాలా అవసరమని చెబుతున్నారు. ఆలస్యంగా నిద్రించేవారు ఉదయం వేళ ఆలస్యంగా మేల్కొంటారు. ఫలితంగా వారిలో జీవ గడియారం వేళలు మారుతాయి. ఇది గుండెపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట త్వరగా నిద్రపోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. పరిశోధనలలో భాగంగా పరిశోధకులు 43 నుంచి 75 ఏళ్ల మధ్య ఉన్న 88వేల మంది బ్రిటీష్ పెద్దలపై పరిశోధనలు చేశారు. ఇందులో వారు నిద్రించే సమయాలు, జీవనశైలికి సంబంధించిన అంశాలతో బేరీజు వేసుకున్నారు. ఈ పరిశోధనలలో ఆలస్యంగా నిద్రపోయే వారిలో గుండె జబ్బులు, గుండె పోటు, స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు గుర్తించారు. రాత్రి 10-11 గంటల మధ్య నిద్రపోయే వారిలో గుండె జబ్బులు తక్కువగా వస్తున్నట్లు గుర్తించారు. ఇక అర్ధరాత్రి తర్వాత నిద్రిపోయే వారిలో 25 శాతం ఎక్కువగా గుండె జబ్బులు వచ్చే అవకాశాలున్నాయ్ని పరిశోధకులు స్పష్టం చేశారు.

# రోజూ ఇలా బ్రెష్ చేయకుంటే గుండె జబ్బులు తప్పవు..




దంతాలను శుభ్రం చేసుకుంటున్నారా..? రోజుకు ఎన్నిసార్లు చేసుకుంటున్నారు..? ఎలా శుభ్రం చేసుకుంటున్నారు..? ఈ అంశాలు మీ ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపిస్తాయి. దంతాలను శుభ్రపరచడం అంటే వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవడమే.. అంతే కాకుండా ఇది మీ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అన్ని రకాల శ్వాసకోశ వ్యాధులను నివారిస్తుంది. తాజా అధ్యయనంలో దీని గురించి షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. 'యూరోపియన్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ కార్డియాలజీ'లో ప్రచురించిన ఓ నివేదిక ప్రకారం.. కర్ణిక దడ, గుండె వైఫల్యం మధ్య సంబంధం దంతలను శుభ్రతపై ఆధారపడి ఉందని గుర్తించారు. మన నోరు బ్యాక్టీరియాకు ప్రవేశ ద్వారం అని ఆ నివేదికలో పేర్కొన్నారు. మంచి , చెడు బ్యాక్టీరియా దాని నుండి మన శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. అయితే ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకు నోరు కేంద్రం అని తెలిపారు. అవనా హెల్త్‌కేర్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ శిల్పి బెహ్ల్ వెల్లడించిన దాని ప్రకారం, 'మీ నోటి ఆరోగ్యం అనేక వ్యాధులకు కారణం కావచ్చు. మీరు ఎండోకార్డిటిస్ బాధితుడు కూడా కావచ్చు. ఇది మీ గుండె గది లోపలి లైనింగ్‌లో సంభవించే ఒక రకమైన ఇన్ఫెక్షన్. నోటి మార్గం ద్వారా శరీరంలో వ్యాపించే బ్యాక్టీరియా రక్తప్రవాహం ద్వారా మానవ హృదయానికి చేరుకున్నప్పుడు ఎండోకార్డిటిస్ బాధితులుగా మారతారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దంతాలను శుభ్రపరచడంలో అజాగ్రత్తతో చిగుళ్ల వ్యాధి ప్రాణాంతక పీరియాంటైటిస్‌కు దారి తీస్తుంది. తరువాత, ఈ వ్యాధి గుండె జబ్బులు, రక్త ధమనులలో సమస్యలు, స్ట్రోక్ సమస్యను కూడా ప్రేరేపిస్తుంది. పీరియాంటైటిస్ లేదా పేలవమైన నోటి ఆరోగ్యం, అకాల పుట్టుక , తక్కువ జనన బరువు మధ్య సంబంధం కూడా ఉంది. నోటి ఆరోగ్యాన్ని ఎలా చూసుకోవాలి? రోజుకు కనీసం రెండు సార్లు టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయండి. రోజూ దంతాలను శుభ్రపరచండి. బ్రష్ లేదా ఫ్లాస్ చేసిన తర్వాత నోటిలో ఆహార కణాలు మిగిలి ఉంటే వాటి కోసం మౌత్ వాష్ ఉపయోగించండి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకోండి. అధిక చక్కెర ఆహారాలు లేదా పానీయాలను తీసుకోకుండా ఉండండి. ప్రతి మూడు నుండి నాలుగు నెలలకు మీ టూత్ బ్రష్ మార్చండి. దంతాలను శుభ్రపరచడం.. చెక్ చేయడం కోసం దంతవైద్యునిచే రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోండి. పొగాకు లేదా అలాంటి వాటిని తీసుకోవడం మానుకోండి.

# బరువు తగ్గడంలో ఓట్స్ ఏవిధంగా ఉపయోగపడుతాయో తెలుసా...?



ఈ మధ్య కాలంలో చాలా మంది ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ గా ఓట్స్ ను తీసుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే ఇందుకు కారణం లేకపోలేదు ఓట్స్ లో ఫైబర్ మరియు కార్బోహైడ్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. అంతే కాదు అనేక రకాల మినరల్స్, విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ లాంటి పదార్థాలు మనకు లభిస్తాయి. కాకపోతే మనకు బయట లభించే ఇన్స్టంట్ ఓట్స్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన రకానికి చెందినవి. వీటిని వండుకోవడానికి చాలా తక్కువ సమయం పడుతున్న చివరికి దాన్ని రెడీ చేసిన తర్వాత ఒక ముద్దగా ఏర్పడుతుంది. మామూలుగా ఓట్స్ ను ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ సమయంలో ఓట్ మీల్ గా చేసుకొని తీసుకొనే వారు ఈ మధ్య కాలంలో చాలా ఎక్కువ అయిపోయారు. ఇక ఈ ఓట్స్ మీల్ ను పాలలో గాని, నీళ్ళలో గాని కలిపి ఉడకబెట్టుకొని తయారు చేసుకుంటారు. ఈ ఓట్ మీల్ తయారయ్యాక దానిని వివిధ రకాల ప్రొడక్ట్స్ తో కలిపి తినడానికి ఇష్టపడతారు. అయితే ఈ ఓట్స్ మీల్ ను బ్రేక్ ఫాస్ట్ గా ఎంచుకోవడానికి గల కారణం ఇది ఆకలిని తీర్చే ఒక మంచి ఫుడ్ ఐటమ్ అని చెప్పవచ్చు. దీనిని తీసుకోవడం ద్వారా ఫైబర్ అలాగే ప్రోటీన్ ఉండడం వల్ల కడుపు నిండిన అనుభూతి లభిస్తుంది. దీంట్లో అనేక పోషకవిలువలు ఉండడం ద్వారా కడుపు పూర్తిగా నిండినట్లు అనిపిస్తుంది. అంతేకాదు వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో అతి తక్కువ క్యాలరీలు మాత్రమే చేసుకోగలము. దీంతో లావుగా ఉన్నవారు బరువు తగ్గడానికి ఈ ఓట్స్ మీల్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ఓట్స్ లో ఉండే బీటా గ్లూకాన్ ఓ హార్మోన్ ను విడుదల చేస్తుంది. ఈ హార్మోన్ మన శరీరంలో ఆకలిని కంట్రోల్ చేయడానికి ఎంతగానో సహకరిస్తుంది. దీంతో ఆకలి వేస్తుందన్న ఆలోచనే దరిదాపుల్లోకి రాదు. కాబట్టి శరీరం లోకి క్యాలరీలను ఎక్కువగా తీసుకోవడానికి ఇష్టపడం.

# ఆకలిగా ఉండడం లేదా ? గుడ్డును ఇలా తీసుకోండి..!



చలికాలం మొదలవడంతో పూర్తిగా మన ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ చూపాల్సి ఉంటుంది. చలికాలం రావడం వల్ల చాలా మంది జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతుంటారు. కనుక ముందుగా మన ఆహారం విషయంలో ఎన్నో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా చాలామంది చలికాలంలో ఆకలి వేయడం లేదు అనే సమాధానం ఇస్తుంటారు. ఇలాంటి వారు ఆకలి కలగడం కోసం రోజువారీ ఆహారంలో భాగంగా గుడ్డును తప్పనిసరిగా చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి రోజూ మన ఆహారంలో భాగంగా గుడ్డును ఏదో ఒక రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది. చాలామంది ఉడకబెట్టిన గుడ్డును తినడానికి ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారు వివిధ రకాల రెసిపిలను తయారు చేసుకొని గుడ్లను తినవచ్చు. ఈ క్రమంలోనే ఉడికించిన కోడి గుడ్డు కాకుండా ఆమ్లెట్ వేసుకొని తినవచ్చు. లేదంటే ఎగ్ చాట్ తయారు చేసుకొని తినవచ్చు. అలాగే ఎగ్ బోండా, ఎగ్ దోశ, ఎగ్ పకోడీలను వేసుకుని తినవచ్చు.

# డయాబెటిస్ బాధితులకు గుడ్‌న్యూస్..



జీవితాంతం రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం మధుమేహ బాధితుల్లో చాలా ముఖ్యమైన పని. ఇందులో మీరు తినే.. త్రాగే విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని అధ్యయనాల ప్రకారం మధుమేహంలో చక్కెర స్థాయిని వేగంగా తగ్గించడంలో గుమ్మడికాయ గింజలు సహాయ పడుతాయని తేలింది. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి ఆగిపోయినప్పుడు మధుమేహ వ్యాధి ఒక వ్యక్తిని చుట్టుముడుతుంది. ఇది చక్కెరను శక్తిగా మార్చడానికి పనిచేసే హార్మోన్. అటువంటి పరిస్థితిలో శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయి పెరగడం మొదలవుతుంది. దీని కారణంగా శరీరంలోని ప్రధాన అవయవాలు దెబ్బతింటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడానికి ఉపయోగపడే ఈ వ్యాధిలో కొన్ని విషయాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెరను సరిగ్గా ఇన్సులిన్‌గా మార్చడంలో గుమ్మడికాయ గింజలు అద్భుతంగా పని చేస్తాయి. హెల్త్‌లైన్ నివేదిక ప్రకారం.. గుమ్మడికాయ గింజల్లో పాలీశాకరైడ్స్ అనే కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడికాయ గింజలు చక్కెరను నియంత్రించడంలో చాలా ప్రయోజనకరంగా ఉన్నట్లు కనుగొనబడింది. మనుషులు, జంతువులపై గుమ్మడికాయ గింజలు ఉత్తమ ప్రభావాన్ని చేపినట్లుగా వారి అధ్యయనాల్లో వెల్లడైంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు గుమ్మడి గింజలలో కనిపిస్తాయి. దీని గింజలు ప్రోటీన్, కొవ్వుతో నిండి ఉంటాయి. 2018 సంవత్సరంలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రతిరోజూ 50 గ్రాముల గుమ్మడికాయ గింజలను తినడం వల్ల శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని 35 శాతం నియంత్రించవచ్చని తేలింది. గుమ్మడికాయ గింజలలో ఉండే మెగ్నీషియం దానిని మరింత శక్తివంతం చేస్తుందని వారి పరిశోధనల్లో వెలుగులోకి వచ్చింది. మెగ్నీషియం మధుమేహ ప్రమాదాన్ని తగ్గిస్తుందని వారి అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆహారంలో మెగ్నీషియం అధికంగా ఉండే వాటిని తీసుకోవాలని పరిశోధకులు సలహా ఇస్తున్నారు. ఇందుకోసం గుమ్మడి గింజలు తృణధాన్యాలు, గింజలు, పచ్చి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవచ్చు. గుమ్మడి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

# ఈ దేవాలయం ప్రాంగణంలో మసీదు కూడా ఉన్నదట..!

మనం ఏదైనా హిందూ దేవాలయాల పక్క, హిందూ దేవాలయాలలే ఉండాలనుకుంటారు. అయితే ఇప్పుడు చెప్పు పోయే దేవాలయం పక్కన ఏకంగా మసీద్ నే నిర్మించారట. అది కూడా నాలుగు వందల సంవత్సరాల క్రిందట అన్నట్లుగా సమాచారం. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాకు చెందిన సిరిసిల్ల అనే ప్రాంతం నుండి 10 కిలోమీటర్ల దూరం వెళితే అక్కడ ఒక రాజరాజేశ్వరి దేవాలయం ఉన్నది. ఈ దేవాలయం అత్యంత ప్రాచీనమైనది. ఈ దేవుడిని దర్శించుకునేందుకు ఎంతోమంది భక్తులు వస్తూ ఉంటారు. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం గల దేవాలయాల్లో ఇది కూడా ఒకటి. పూర్వం చాళుక్యరాజులు ఈ దేవాలయం ఉన్న వేములవాడ ను రాజధానిగా చేసి 175 సంవత్సరాలు పాలించారట. ఇక అంతే కాకుండా అర్జునుడు కూడా ఒక మహాముని చంపడంతో అ పాపాన్ని తొలగించేందుకు ఇక్కడికి వచ్చారు అన్నట్లుగా కొంతమంది పండితులు తెలియజేశారు. అర్జునుడి చేతిలో మరణించినటువంటి నరేంద్రుడికి ఆ ప్రాంగణంలో ఒక శివలింగం దొరికిందట. నరేంద్రుడు ఆ శివలింగాన్ని అక్కడే వదిలేశాడు, కానీ ఆ శివలింగాన్ని ప్రతిష్టించడం వల్ల అర్జునుడు చేసిన పాపము తొలగించినట్లు గా పురాణాలు చెబుతున్నాయి. అలా ప్రతిష్టించబడిన లింగమే మూలవిరాట్ అని చెబుతూ ఉంటారు. ఇక్కడే దేవాలయాన్ని దర్శించుకుంటే సంపూర్ణ పుణ్యఫలము లభించును. శివరాత్రి పండుగను ఇక్కడ అంగరంగవైభవంగా జరుపుకుంటారు. ఈ దేవాలయంలో వందమంది అర్చకులతో శివరాత్రి రోజున పూజలు నిర్వహిస్తారట. ఈ ఆలయ ప్రాంగణంలోనే నాలుగు వందల సంవత్సరాల కిందట కట్టినట్టు వంటి ఒక మసీదు ఉంది. ముస్లిం మతం అయినటువంటి ఒక భక్తుడు దేవుడిని దర్శించుకునేందుకు వచ్చినప్పుడు అక్కడే మరణించడం జరిగిందట. ఆ వ్యక్తికి గుర్తుగా ఈ మసీదు నిర్మించారని అన్నట్లుగా అక్కడ ఉండేటువంటి కొంతమంది తెలియజేస్తూ ఉన్నారు. గుడిని జైన, బౌద్ధ శిల్పకళతో తయారు చేయబడింది.

# అతి అత్యంత ప్రమాదం

ఎక్కువ సేపు ఫోన్ చూస్తున్నారా..? ఫోన్ లేకపోయినా.. రింగ్ అవ్వకపోయినా.. మెసేజ్ రాకపోయినా కలవరపడుతున్నారా? ఫేస్ బుక్ చూడకపోతే నిద్రరావడం లేదా..? ఇలాంటి లక్షణాలు మీలో ఉంటే ఇది సాధారణం కాదట. సెల్ ఫోన్ అతి వినియోగం అత్యంత ప్రమాదమని అంటున్నాయి సర్వేలు. నూటికి తొంభై శాతం మంది ఇదే లక్షణాలతో ఉన్నారట. ఇది వారికి తెలియకుండా జరుగుతున్న ఇబ్బందికర పరిస్థితేనంటున్నారు మానసిక నిపుణులు. సెల్‌ఫోన్ అతి వినియోగం సరికొత్త సమస్యలకు కారణమవుతోంది. గంటల తరబడి ఫోన్ వినియోగించే వారిలో కంటి సంబంధిత సమస్యలు కనిపిస్తున్నట్టు ఇప్పటివరకూ వైద్యులు చెబుతూ వచ్చారు. తాజాగా మరో సమస్య ఈ జాబితాలో చేరినట్టు మానసిక వైద్యులు పేర్కొంటున్నారు. అదే రింగ్జైటీ. యాంగ్జయిటీ గురించి విని ఉంటాం. కానీ అతికొద్దిమందికి మాత్రమే ఈ రింగ్జైటీ అనే సమస్య గురించి తెలుసు. ఎందుకుంటే రింగ్జైటీతో బాధపడుతున్న వాళ్లు మనలో చాలామంది ఉంటారు. కానీ అది సమస్యగా ఎవరూ భావించారు. సెల్‌ఫోన్ వినియోగం ఒక పరిధి దాటిపోయిన వారిలో ఈ సమస్య కనిపిస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. రింగ్జైటీ సమస్యతో బాధపడేవాళ్లు.. ఫోన్ వినియోగిస్తున్నప్పుడే కాదు, పక్కన పెట్టినప్పుడు కూడా దాని గురించే ఎక్కువగా ఆలోచిస్తుంటారు. ఫోన్ రింగ్ అవుతుందేమోనని పదేపదే చూడడం, చిన్నపాటి శబ్దం వచ్చినా వాట్సాప్ మెసేజ్ వచ్చిందేమోనని చూడడం, మొబైల్‌కు అప్‌డేట్స్ వస్తున్నాయేమోనని ఆలోచన చేయడం వంటివన్నీ ఈ సమస్యకు సంబంధించిన లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు. ఎంత ముఖ్యమైన పనిలో ఉన్నా ఫోన్ అప్ డేట్స్ చూసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వడం, పక్కన ఎవరి ఫోన్ మోగినా తన ఫోన్ మోగుతున్నట్టు చూసుకోవడం వంటివి కూడా దీని లక్షణాలేనంటున్నారు. దీనిని ఫాంటమ్ వైబ్రేషన్ సింద్రోమ్ అని కూడా పేర్కొంటున్నారు. కాలేజీ విద్యార్థులు, సెల్‌ఫోన్‌తో ఎక్కువ గడిపే ఉద్యోగులు, మహిళల్లో ఈ సమస్య ఎక్కువ వున్నట్టు చెబుతున్నారు. విద్యార్థులు తరగతిలో వున్నప్పుడు కూడా ఫోన్‌పైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఎవరు మెసేజ్ చేశారు. ఏమని చేశారో చూసుకునేందుకు తాపత్రయపడుతున్నారు. ఉద్యోగులు కూడా పనిపై దృష్టి పెట్టకుండా ఫోన్‌లో నచ్చిన అంశాలను వెతుక్కునేందుకు, మెసేజ్‌లు చూసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

ఈ మధ్యకాలంలో విద్యార్థులు, కొంతమంది ఉద్యోగులు ఈ తరహా లక్షణాలతో తమ వద్దకు వస్తున్నట్టు మానసిక వైద్యులు చెబుతున్నారు. అయితే దాన్ని ఒక సమస్యగా గుర్తించకపోవడం వల్ల చాలామంది అలానే ముందుకు సాగుతున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. సెల్‌ఫోన్ అతి వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. రాత్రి పడుకునే ముందు ఫోన్‌ను చూడడం వల్ల కొందరిలో నిద్రలేమి సమస్య పెరుగుతోంది. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడినవాళ్లు ప్రయాణంలోను సెల్‌ఫోన్‌ను వదలడం లేదు. దీనివల్ల మెదడు, కండ్లు ఒత్తిడికి గురై అలసటగా కనిపిస్తుంటారని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ తరహా ఇబ్బందుల వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నట్టు చెబుతున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.